# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 359 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 16-12-2025 పేజీలు : 12 వెల రూ.3/




## 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

ప్రముఖ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రాసిన పుస్తకం 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్'ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

తెలుగులో 'విలీనం – విభజన' పేరుతో ఎన్. అనురాధ అనువాదం

చరిత్ర పరిశోధకులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగమన్న ముఖ్యమంత్రి

ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రచించిన 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్' పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. 2లో



# 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' గా అమరావతిలో అమరజీవి స్మృతివనం: సీఎం చంద్రబాబు ప్రకటన

అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు

ఆయన 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం

'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నామకరణం చేస్తున్నట్లు సీఎం వెల్లడి

మూడు రాజధానుల పేరుతో గత పాలకులు కుట్ర చేశారని విమర్శ

అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ

తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకార్థం రాజధాని అమరావతిలో 'స్మృతి వనం' నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 2లో




హైదరాబాద్:

గ్రామీణ భారతంలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైం. అనేక పోరాటాల ఫలితంగా 2005లో యూపీఏ మొదటి ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(నరేగా)ను పార్లమెంట్ ఆమోదించిం. దీనితో గ్రామీణ పేదలకు ఏడాదిలో వందరోజుల పనిని కల్పించే బాధ్యతను కేంద్రప్రభుత్వం తీసుకుంది. 2లో

# దేశ భద్రతకు ముప్పు



న్యూఢిల్లీ బ్యూరో:

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో రెండు కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో ఒకటి అణుశక్తి రంగం ప్రయివేటీకరణ బిల్లు, ఉన్నత విద్యను నియంత్రించే బిల్లు ఉన్నాయి. ఈ రెండు బిల్లులను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ భద్రతపై ఆందోళనను వ్యక్తం చేశాయి. అంతేకాకుండా విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని డిమాండ్ చేశాయి. 2లో

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్



# మా సర్పంచ్‌లను వేధిస్తే ఊరుకోం

## రెండేళ్లలోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత

సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం • అధికార పార్టీ బెదిరింపులకు భయపడొద్దు • సర్పంచ్‌లకు న్యాయ సహాయం కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ • సిరిసిల్లలో కొత్త సర్పంచ్‌లను సన్మానించిన కేటీఆర్.. దిశానిర్దేశం

ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట గ్రామంలో ఘటన

బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీకొట్టినట్టు ఆరోపణలు

ఎస్పీకి ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన కేటీఆర్

ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీకొట్టిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. 2లో

## మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు... స్పందించిన సీతక్క

ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్న సీతక్కపథకం పేరునే కాకుండా ఆత్మను, విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శకేంద్రం నిర్ణయం రాష్ట్రాలను, పేదలను శిక్షించే విధంగా ఉందన్న సీతక్క 2లో



# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు

గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత

కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు.

ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా, "ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు.2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది. 2లో



# 'ఉపాధి'కి ఉరి

హైదరాబాద్

గ్రామీణ భారతంలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైం. అనేక పోరాటాల ఫలితంగా 2005లో యూపీఏ మొదటి ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(నరేగా)ను పార్లమెంట్ ఆమోదించి. దీనితో గ్రామీణ పేదలకు ఏడాదిలో వందరోజుల పనిని కల్పించే బాధ్యతను కేంద్రప్రభుత్వం తీసుకుంది. అయితే 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడవటం మొదలు పెట్టింది. నిధుల్ని గణనీయంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను తగ్గించేందుకు రకరకాల నిబంధనల్ని అమల్లోకి తెచ్చింది. తాజాగా ఉపాధి హామీ సచట్టాన్ని కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలతో నడిచే 'పథకం' (స్కీం)గా మార్పు చేసిం. పనిదినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచుతున్నామని ప్రకటించింది. కానీ స్కీంగా మారిన తర్వాత కేంద్రం కేటాయించిన నిధుల మేరకే పనుల్ని చేపట్టాలి తప్ప, గ్రామీణ అవసరాల రీత్యా అదనపు పనులు చేయడానికి వీల్లేకుండా నిబంధనల్ని రూపొందించింది. 2005 చట్టం ప్రకారం ఉపాధి హామీ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ యంత్రాలను వినియోగించకూడదు. కానీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు యంత్రాల వినియోగానికి అనుమతులు ఇస్తూ నిర్ణయం తీసుకురుంది. ఫలితంగా కాంట్రాక్టర్ల ద్వారా యంత్రాలతో పనులు చేయించి, కూలీలకు ఉపాధి లేకుండా చేసి, క్రమంగా 'ఉపాధి హామీని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్న. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏ) పేరును కూడా పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన (పీబీజీఆర్‌వై)గా మార్చిం. కేవలం పేరు మాత్రమే మార్చారని భావిస్తున్న తరుణంలో కేంద్రం చేస్తున్న అసలు మోసం వెల్లడైం. తాజాగా 'వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్‌జీ) పేరుతో మొత్తం చట్టాన్నే, స్కీంగా మార్చేశారు. దీన్ని ప్రస్తుత పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం తెచ్చుకొనేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తున్న. ఈ చర్యను కాంగ్రెస్ సహా కమ్యూనిస్టులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్రంపై ఐక్యపోరాటాలకి సిద్ధమవుతున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని అలాగే కొనసాగించాలనీ, దాన్ని స్కీంగా మార్చడాన్ని సహించే లేదని తేల్చిచెప్తున్నారు.

కేంద్రం కొత్త పేరుతో తెచ్చిన ఈ స్కీంలో రాష్ట్రాలపై అదనపు భారాలు వేసేలా నిబంధనల్ని రూపొందించారు. కేంద్రం మంజూరు చేసిన నిర్దిష్ట మొత్తం ఖర్చుయిపోతే, ఆ తర్వాతి పనులకు, కూలీల పనిదినాలకు రాష్ట్ర ప్రభుత్వాలే సొమ్మును చెల్లించాలని మెలిక పెట్టారు. దీంవల్ల ఉపాధి హామీ చట్టం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని వ్యవసాయకార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే తగ్గిన పనిదినాలు

తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఏటా నిధుల్లో భారీ కోత విధిస్తున్నది. గత ఏడాది రాష్ట్రంలో 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడా కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితమైం. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడం వంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ఈ చారిత్రక చట్టాన్ని అమల్లోకి తెచ్చిం. కేంద్ర ప్రభుత్వం గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసింది. మోడీ సర్కార్ తాజా నిర్ణయం వల్ల కేంద్రం వాటా 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గి, రాష్ట్రాలపై 10 శాతం ఉన్న ఆర్థిక భారం 40 శాతాంకి పెరుగుతుంది. ఈ చర్య రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

చట్టం: పథకమైతే

చట్టం కాస్తా పథకంగా మారితే..ఉపాధి హక్కును హరించినట్టే. పథకం అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇప్పటి వరకూ గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాధిహామీ చట్టం ద్వారా కల్పించిన హక్కు రద్దవుతుంది. దేశంలో వ్యవసాయ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో ఏడాదిలో కనీసం 200 రోజులు పని కల్పించాలనీ, అలాగే రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు అసలుక్కే ఎసరు తెచ్చే నిర్ణయాలు తీసుకుంటున్న. కేంద్రం కేవలం భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్లకు తలొగ్గి ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నదనే విమర్శలు వస్తున్నాయి.

బిల్లు ప్రతుల్ని తగులబెట్టండి నేటి నుంచి దేశవ్యాప్త ఆందోళనలు బి వెంకట్, ప్రధాన కార్యదర్శి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి పాతరేసి, 197/2025 పేరుతో కొత్త బిల్లు తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ బిల్లు అమల్లోకి వస్తే వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. పాతచట్టాన్ని ఎందుకు రద్దు చేస్తున్నారో కేంద్రం వివరణ ఇవ్వాలి. గతంలో 100 రోజులు ఉన్న పనిని, ఇప్పుడు 125 రోజులకు పెంచుతున్నామనే ముసుగు తొడిగి, మొత్తానికే ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పుడున్న చట్టం ప్రకారం గ్రామీణంలో పేదలు కోరిన 15 రోజుల్లో ఉపాధి పనిని కల్పించాలి. లేకుంటే నిరుద్యోగభృతి ఇవ్వాల్సి ఉంటుందని. ఇలాంటివన్నీ కొత్త పథకంద్వారా తొలగించే చర్యలకు మోదీ ప్రభుత్వం పాల్పడుతోంది. దీన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం నుంచి దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించి, బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిస్తున్నాం.

ఉపాధి హామీని చంపే కుట్ర- మంత్రి సీతక్క

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని చంపే కుట్రకు కేంద్రం తెరలేపింది. ఆ చట్టం పేరునే కాకుండా, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉంది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును "వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) :వీబీ-జీ రామ్‌జీ"గా మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయం. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇ ప్రజాసంక్షేమ బాధ్యతల నుంచి కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయడమే. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ సంవత్సరంలోనూ 42 రోజులకన్నా ఎక్కువ పనిదినాలు కల్పించలేదు. ప్రతి ఏడా నిధుల్లో భారీ కోత విస్తూ వస్తుంది. రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన న్యాయమైన నిధుల వాటాను కేంద్ర ప్రభుత్వం సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో వసూళ్లు చేస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

# దేశ భద్రతకు ముప్పు

న్యూఢిల్లీ బ్యూరో:

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో రెండు కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో ఒకటి అణుశక్తి రంగం ప్రయివేటీకరణ బిల్లు, ఉన్నత విద్యను నియంత్రించే బిల్లు ఉన్నాయి. ఈ రెండు బిల్లులను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ భద్రతపై ఆందోళనను వ్యక్తం చేశాయి. అంతేకాకుండా విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని డిమాండ్ చేశాయి. దీంతో ప్రభుత్వం దిగొచ్చింది. ఈ రెండు బిల్లులను జేపీసీకి పంపింది. సోమవారం పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభం కాగానే గందరగోళం నడుమ నిమిషాల్లోనే వాయిదా పడ్డాయి. లోక్‌సభ రెండు సార్లు వాయిదా పడి, మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి ప్రారంభమైంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ పౌర అణుశక్తి రంగాన్ని ప్రయివేటీకరించే, 'సస్టైనబుల్ హార్నెస్సింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా' బిల్లు (శాంతి బిల్లు)ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీన్ని సెలక్ట్ కమిటీకి లేదా జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. దీంతో ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో ఈ బిల్లును జేపీసీకి పంపింది.

అనంతరం కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ వంటి సంస్థలను రద్దు చేసి వాటి స్థానంలో ఒకే కమిషన్‌ను నియమించే వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ (వీబీఎస్‌ఏ) బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ, టీఎంసీ ఎంపీ సౌగత రారు, సీపీఐ(ఎం) ఎంపీ రాధాకృష్ణన్ వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును వ్యతిరేకించారు. "వారు (పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ) బిల్లును అధ్యయనం చేయడానికి మాకు అవకాశం ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. దీంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును జేపీసీకి సూచించాలని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.అలాగే కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాత చట్టాలను రద్దు చేయడం, లేదా వాటి స్థానంలో మార్పులు చేయడం కోసం రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్లును ప్రవేశపెట్టారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి, లేదా పాత చట్టాల్లోని అనవసరమైన, పాత నిబంధనలను తొలగించడానికి దీన్ని ఉపయోగిస్తారు.

బిల్లులకు హిందీ పేర్లను పెట్టడాన్ని వ్యతిరేకించిన ప్రతిపక్ష ఎంపీలు

విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును ప్రవేశపెట్టగా, కీలక చట్టాలకు హిందీ పేర్లను పెట్టడాన్ని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్ఎస్‌పీ ఎంపీ ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడారు. బిల్లులకు హిందీలో పేర్లు పెట్టడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 348(బి)ని ఉల్లంఘించడమే నని వాదించారు. కాంగ్రెస్ సభ్యుడు జోతిమణి, డీఎంకే సభ్యుడు టి.ఎం సెల్వగణపతి, సీపీఐ(ఎం) ఎంపీ కె.రాధాకృష్ణన్ కూడా బిల్లు పేరును వ్యతిరేకించారు. "దీనిని నేను హిందీని రుద్దడంగా చూస్తున్నాను. ఇప్పటికే, తమిళనాడు జాతీయ విద్యా విధానం-2020లో త్రిభాషా విధానాన్ని వ్యతిరేకించినందున ఎస్ఎస్ఏ నిధులను కోల్పోయింది" అని జోతిమణి అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దడానికి వ్యతిరేకంగా డీఎంకే ఎంపీ టిఆర్ బాలు మాట్లాడారు

## శంషాబాద్‌లోని కన్హా శాంతి వనాన్ని సందర్శించనున్న సీఎం చంద్రబాబు

శంషాబాద్‌లోని కన్హా శాంతివనాన్ని సందర్శించనున్న సీఎం చంద్రబాబు

ఆశ్రమ అధ్యక్షులు దాజీతో సమావేశమై పలు కేంద్రాలను పరిశీలన

పర్యటన అనంతరం హెలికాప్టర్‌లో అమరావతికి తిరుగుపయనం

సాయంత్రం విజయవాడలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమానికి హాజరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్‌లో ఉన్న ప్రఖ్యాత కన్హా శాంతి వనాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆశ్రమ అధ్యక్షులు కమలేష్ డి. పటేల్ (దాజీ)తో సమావేశమవుతారు. అనంతరం విజయవాడలో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొంటారు.ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న తన నివాసం నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి, 11 గంటలకు కన్హా శాంతివనం చేరుకుంటారు. దాదాపు రెండు గంటల పాటు ఆయన ఆశ్రమంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా వెల్?నెస్, మెడిటేషన్, యోగా కేంద్రాలతో పాటు ట్రీ కన్జర్వేషన్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్, బయోచార్ కేంద్రం, పుల్లెల గోపీచంద్ స్టేడియం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటివి సందర్శిస్తారు. సుస్థిర వ్యవసాయ క్షేత్రాన్ని కూడా ఆయన పరిశీలించనున్నారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో శ్రీరామచంద్ర మిషన్ 1400 ఎకరాల విస్తీర్ణంలో కన్హా శాంతి వనాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ కేంద్రంగా గుర్తింపు పొందిన ఈ ఆశ్రమం, 8 లక్షలకు పైగా వృక్ష జాతులతో జీవవైవిధ్య కేంద్రంగా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. దాజీ నేతృత్వంలో ఇక్కడ హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ కూడా ఇస్తున్నారు.

కన్హా పర్యటన ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో అమరావతికి తిరిగి వస్తారు. మధ్యాహ్నం సచివాలయంలో అధికారులతో సమీక్షలు నిర్వహించి, సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో పాల్గొంటారు.

## 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

ప్రముఖ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రాసిన పుస్తకం

'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్'ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

తెలుగులో 'విలీనం - విభజన' పేరుతో ఎన్. అనురాధ అనువాదం

చరిత్ర పరిశోధకులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగమన్న ముఖ్యమంత్రి

ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రచించిన 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్' పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ఎన్. అనురాధ 'విలీనం - విభజన' పేరుతో తెలుగులోకి అనువదించారు.

ఈ పుస్తకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విలీనం నుంచి రెండు రాష్ట్రాలుగా విడిపోయే వరకు జరిగిన కీలక పరిణామాలను రచయిత పొందుపరిచారు. రెండు రాష్ట్రాలను పాలించిన 22 మంది ముఖ్యమంత్రుల పాలనా కాలంలోని విశేషాలను ఇందులో సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఈ పుస్తకం చరిత్ర పరిశోధకులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రశంసించారు.

చారిత్రక అంశాలతో కూడిన ఇలాంటి పుస్తకాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. పుస్తకాన్ని చక్కగా తెలుగులోకి అనువదించిన అనురాధను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రచయిత వెంకట్రావు, అనువాదకురాలు అనురాధ పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు... స్పందించిన సీతక్క

ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్న సీతక్కపథకం పేరునే కాకుండా ఆత్మను, విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శకేంద్రం నిర్ణయం రాష్ట్రాలను, పేదలను శిక్షించే విధంగా ఉందన్న సీతక్క

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్'గా మార్చాలనే ప్రతిపాదనపై తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పందించారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. పథకం పేరు మార్చడమే కాకుండా, దాని స్ఫూర్తిని, అమలు విధానాన్ని కూడా మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆమె తీవ్రంగా విమర్శించారు. గతంలో ఈ పథకానికి వంద శాతం నిధులను సమకూర్చి అమలు చేసిన కేంద్రం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు.

ఈ నిర్ణయం రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆమె అన్నారు. పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. మోదీ ప్రభుత్వానికి మొదటి నుంచి ఈ పథకం పట్ల వ్యతిరేకత ఉందని, అందుకే దశలవారీగా ఈ పథకాన్ని బలహీనపరిచే కుట్రలకు తెరలేపారని ఆమె ఆరోపించారు.

## ఎల్లారెడ్డిలో సర్పంచ్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీకొట్టిన ఘటన.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట గ్రామంలో ఘటన

బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీకొట్టినట్టు ఆరోపణలు

ఎస్పీకి ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన కేటీఆర్



ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీకొట్టిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆయన కోరారు. సంబంధిత ఎస్పీకి ఫోన్ చేసి ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. బీఆర్ఎస్ శ్రేణులు తిరగబడితే శాంతిభద్రతలు అదుపులో ఉండవని ఆయన హెచ్చరించారు.

కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి మండలం, సోమార్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బాలరాజుని కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్ పాపయ్య ట్రాక్టరుతో ఢీకొట్టాడనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్ పాపయ్య అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ, ఎల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఫోన్ చేసి, ఈ ఘటనలో గాయపడిన నాయకులు, కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు.

## 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' గా అమరావతిలో అమరజీవి స్మృతివనం: సీఎం చంద్రబాబు ప్రకటన

అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు

ఆయన 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం

'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నామకరణం చేస్తున్నట్లు సీఎం వెల్లడి

మూడు రాజధానుల పేరుతో గత పాలకులు కుట్ర చేశారని విమర్శ

అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణతెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకార్థం రాజధాని అమరావతిలో 'స్మృతి వనం' నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరుతో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగఫలమే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రమని గుర్తుచేశారు. "పొట్టి శ్రీరాములు మరణం తర్వాత తెలుగు ప్రజలు ఉద్యమించారు. ఆ ఉద్యమ తీవ్రతను గమనించిన నాటి ప్రధాని నెహ్రూ, 1952 డిసెంబర్ 19న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అలా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడింది"

## విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి



జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకంలో పొదుపుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ఇంధన పరిరక్షణ మరియు సంరక్షణ" కి సంబంధించిన వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన పొదుపు వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు..రోజు రోజుకు విద్యుత్ వాడకం అధికం అవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు..పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు, కళాశాల విద్యార్థులకు వర్క్ షాపులు నిర్వహించి విద్యుత్ సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు.. మహిళా సంఘాలు,ఇతర వినియోగదారులకు, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడంపై వివరించాలన్నారు. వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, ఏపీఎస్పీడిసిఎల్ లు పాల్గొన్నారు.

## కర్నూలు జీజీహెచ్‌లో 'జెమ్' పోర్టల్‌పై శిక్షణ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)లో సోమవారం 'గవర్నమెంట్ ఈ పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆసుపత్రిలోని ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఎంఈ, సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు.ఆసుపత్రికి సంబంధించిన కొనుగోళ్ల వ్యవస్థను మరింత డిజిటలైజేషన్ వైపు నడిపించే లక్ష్యంతో ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కొనుగోళ్ల ప్రక్రియలో జెమ్ (%+జువీ%) పోర్టల్‌ను సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలి, సరఫరాదారుల ఎంపిక, ఆన్‌లైన్ ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, రీజనల్ ఐ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, ఏవో శ్రీనివాసులు, అకౌంటెంట్ లతీఫ్ బెగ్, జెమ్ పోర్టల్ ట్రైనర్ యశ్వంత్ జగన్నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు74 వ వర్ధంతి వేడుకలు




దొర్నిపాడు డిసెంబర్ 15 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడుమండలంలోని గుండుపాపల సచివాలయం నందు గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది సోమవారం పొట్టి శ్రీరాములు 74వ వర్ధంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు ,పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు,సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు ,రాష్ట్ర ప్రభుత్వం ఆయన వర్ధంతిని అధికారకంగా నిర్వహించాలని కోరారు ,ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో
నిరంతర పర్యవేక్షణ చేయాలి
శాఖల పనితీరుపై పాజిటివ్ పర్సెప్షన్
పెంచేలా తనిఖీలు అవసరం
ప్రజల ఆదాయం పెంపొందించే
కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా అర్జీలు, పరిష్కారాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలవ్యవధిలోపు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని, రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అర్జీలను నాణ్యంగా పరిష్కరించేందుకు చేపడుతున్న ఆడిట్ ప్రక్రియ పెండింగ్ ఉన్న శాఖలు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్ళి నిరంతరంగా పర్యవేక్షణ చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి సేకరిస్తున్న ఫీడ్ బ్యాక్ పాజిటివ్ గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులు వచ్చిన చోట తనిఖీలు చేసి, పరిస్థితిని సరిదిద్దాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..అలాగే ప్రజల ఆదాయం పెంపొందించుకునే విధంగా వ్యవసాయం, అనుబంధ రంగాలు, ప్రభుత్వ పథకాలతో అనుసంధానించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారుల పనితీరును పరిశీలించి, గ్రేడింగ్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు . ప్రజల నుంచి వస్తున్న అర్జీలుపరిష్కార స్థితి, క్షేత్ర స్థాయి తనిఖీలు, ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, తగ్గితర అంశాలను గ్రేడింగ్‌లో పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రేడింగ్ ద్వారా ఆయా శాఖల అధికారుల పనితీరు బాగుండేలా చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈపిటీఎస్ పోర్టల్‌లో డాక్యుమెంట్స్ అప్లోడ్‌కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అంతకుముందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్,డిఆర్వో జిల్లా అధికారులు నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కొండయ్య, అనూరాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు అత్యంత కీలకం

విధులకు గైర్హాజరు అయిన
సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:

ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఇవి చట్టబద్ధమైన బాధ్యతలని 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.2వ దశ జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన 73 మంది పిఓ, ఓపిఓలకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఎన్నికల విధులకు హాజరు కాకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంగం నిబంధనలు మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.17వ తేదీన జరుగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు గా తప్పుకున్న ఆకుల సుభాష్

భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:



గణపురం మండలంలోని ధర్మారావుపేట శివాలయం లో విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం మార్గశిర మాసం హేమంత ఋతువు బహుళ పక్షం సఫల ఏకాదశి రోజునా శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.పూజ కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తుల నుద్దేశించి ఆకుల సుభాష్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలనుండి శ్రీ ఉమా మహేశ్వర సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేశారని తెలిపారు.ఈ రోజు నుండి సేవ సమితి బాధ్యతల నుండి తప్పుకుంటున్నందుకు కొంత బాధగా వుంది..ఈ గ్రామం అభివృద్ధి కొరకు ధార్మికరంగంలో మరియు అనేక సేవ కార్యక్రమాలు మా సమితి సభ్యుల సహకారంతో చేయడం జరిగింది. తనకు తానుగా స్వచ్ఛందగా ఒక పర్వదినం రోజు ఈ నిర్ణయం తీసుకున్నాను.. ఇక నుండి ఒక గ్రామ పౌరుడిగా ఎప్పటికి నా గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని వారు తెలిపారు.

## 3వ విడత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్

భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:



3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి 3వ విడత గ్రామ పంచాయతి ఎన్నికలు జరుగనున్న కాటారం, మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల రెవెన్యూ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ విడత నిర్వహణలో భాగంగా 16న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 17వ తేదీన పోలింగ్, 2 గంటల తదుపరి ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.మొదటి, రెండవ విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారని భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో 3వ విడత జరుగనున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 16వ తేది ఉదయం 10 గంటల వరకు మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి పరిశీలన అనంతరం కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన జరుగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 17వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని తెలిపారు.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, తదుపరి మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వయోవృద్ధులు,దివ్యాన్గుల సౌలభ్యతకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.మండల పర్యవేక్షణ అధికారులు పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఓటర్లు అధికంగా పోలింగ్ కేంద్రాలకు అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు.క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైని డిప్యూటీ కలెక్టట్ నవీన్ రెడ్డి,డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, నాలుగు మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోమాతలకు దాన బస్తాల వితరణ



**భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:**

గణపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు బోనాల ఉమాదేవి రాజమౌళి దంపతుల కుమారుడు ప్రబోధన్ అనులేఖ నూతన దంపతులు సోమవారం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకం





### - వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:**

వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం రేగొండ మండలం భాగిర్ధిపేట క్రాస్ రోడ్డులో ఎస్బిఐ భూపాలపల్లి వారి సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించాలంటే ఇలాంటి పరిశ్రమలు మరింతగా అవసరమని అన్నారు. ఈ రైస్ మిల్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రైతులకు రవాణా ఖర్చులు తగ్గి లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విధానాలు అమలు చేస్తోందని, స్థానిక పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి చేసిన ప్రాణత్యాగం వెలకట్ట లేనిదన్నారు. పొట్టిశ్రీరాములు లేకపోతే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటయ్యేది కాదన్నారు. అమరజీవి భావితరాలు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు రామకృష్ణ, సుబన్న, డియస్ఓ కృష్ణమోహన్, సిబ్బంది కుర్మయ్య, కుమార్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం

- సమస్యలను త్వరితగతిన ఽ పరిష్కరించాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్

- 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు 108 ఫిర్యాదులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి విచారణ జరుపుతామని, బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని (టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన) ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (%ూ+=ూ%) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు తరలివచ్చారు. మొత్తం 108 ఫిర్యాదులు అందగా, ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

నమోదైన ప్రధాన ఫిర్యాదులు ఇవే..

ఈ కార్యక్రమంలో ఉద్యోగ మోసాలు, సైబర్ నేరాలు, కుటుంబ కలహాలపై పలు ఫిర్యాదులు వచ్చాయి.

ఉద్యోగాల పేరుతో మోసం: మున్సిపాలిటీ లేదా కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగం





ఇప్పిస్తానని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రూ. 50 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు వన్ టౌన్‌కు చెందిన యుగంధర్ ఫిర్యాదు చేశారు. అలాగే, జీజీహెచ్‌లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తానని భాస్కర్ అనే వ్యక్తి రూ. 1.50 లక్షలు వసూలు చేశాడని బుధవారపేటకు చెందిన రోజా రాణి వాపోయారు.

సైబర్ మోసం: పీఎం కిసాన్ పేరుతో వచ్చిన నకిలీ లింకును క్లిక్ చేయడంతో, తన బజాజ్ కార్డు ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు రూ. 1.05 లక్షల విలువైన మూడు సెల్ ఫోన్లు కొనుగోలు చేశారని నిడ్జూర్ గ్రామానికి చెందిన శివశంకర్ ఫిర్యాదు చేశారు.

కుటుంబ వేధింపులు: ఆస్తులు పంచుకున్నాక కొడుకులు, కోడళ్లు తనను బయటకు గెంటేశారని అమకతాడుకు చెందిన వృద్ధురాలు రామలక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. భర్త తన పేరుపై రూ. 20 లక్షల రుణాలు చేసి, పిల్లలను పట్టించుకోకుండా వేధిస్తున్నాడని అశోక్ నగర్‌కు చెందిన మనోరంజని ఫిర్యాదు చేశారు.

అదృశ్యం: తన కుమారుడు ఇర్ఫాన్ భాష కనిపించడం లేదని గడ్డ స్ట్రీట్‌కు చెందిన ఖమ్రున్నీసా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## అమర జీవికి నివాళి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 15 :**

మద్రాసు నుండి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేసి అమరుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కావాలని 1952 అక్టోబర్ 19న దీక్ష ప్రారంభించి 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి డిసెంబర్ 15న అమరులయ్యారని అన్నారు. గొప్ప స్వాతంత్ర సమరయోధుడు గాంధీయవాది అని కొనియాడారు భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు ఆయన ప్రాణ త్యాగం చేయడంతో తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి మార్గం సుగమనం అయిందని పేర్కొన్నారు. గాంధీజీ సూత్రాలైన సత్యం అహింస హరి జనోద్ద రణకు పొట్టి శ్రీరాములు తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతమ్మ తో పాటు ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తంతోపాటు పలువురు అధికారులు రెవెన్యూ కార్య దర్శిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం : మంత్రి ఎన్ఎండి ఫరూక్.

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి ఎన్ఎండి ? ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా, స్థానిక సంజీవనగర్ గేటులోని ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక ధృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు గారు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. "పొట్టి శ్రీరాములు గారు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని. ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు ," అని తెలిపారు.





శ్రీరాములు దీక్ష మరియు త్యాగ ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని మంత్రి గుర్తు చేశారు. ఈ చారిత్రక ఘట్టం దేశంలోని ఇతర భాషా సమూహాలకూ స్ఫూర్తినిచ్చి, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి పొట్టి శ్రీరాములు చేసిన ఈ మహోన్నత త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. వారి ఆశయాలకు అనుగుణంగా, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్ర చరిత్రలో పొట్టి శ్రీరాములు త్యాగం సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, అందరూ సమష్టిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీవాణి , మున్సిపల్ కమిషనర్ శేషన్న , టీడీపీ నాయకులు బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, పబ్బతి వేణు , చలం బాబు మరియు స్థానిక నాయకులు,

అధికారులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవికి తమ నివాళులు అర్పించారు.

## శిథిలావస్థ లో ఆకాశవంతెన

**కూలడానికి సిద్ధంగా ఉన్న వీధిలైట్ల స్తంభాన్ని మార్చండి సిపిఎం పార్టీ.**

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 15:**



ఆదోని పట్టణంలో శిథిలావస్థలో ఉన్న పాత ఆకాశ వంతెన పై కూలడానికి సిద్ధంగా ఉన్న వీధిలైట్ల స్తంభం మార్చాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కమిటీ సభ్యులు తిప్పన్న, నాగరాజు, వెంకటేష్,కృష్ణమూర్తి,తదితరులు.సోమవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వీరు మాట్లాడుతూ బ్రిడ్జి ఎదురుగా అన్న క్యాంటీన్ కు ఎదురుగా కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రహరీ గోడ కు మరమ్మతుల పనులు చేపట్టాలని వారు కోరారు. కమిషనర్ స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజిఆర్‌యస్‌కి 23 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ఆర్ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సూపరింటెండెంట్ వాజిద్, తదితరులు పాల్గొన్నారు.



## డీగ్రీ కళాశాల కు సోంతభవనం ఏర్పాటు చేయాలి...



**పాణ్యం ప్రభుత్వ డీగ్రీ కళాశాల కు 10 ఎకరాల భూమి ని ఏర్పాటు చేయాలి...**

**పాణ్యం డిసెంబర్ 15 పల్లె వెలుగు :**

పాణ్యం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పది ఎకరాల భూమిని నూతన బిల్డింగు మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం విద్యార్థి, యువజన సంఘాలు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ్ కుమారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్వీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, (ఎన్ ఎస్ యు ఐ) జిల్లా కార్యదర్శి ప్రతాప్, (ఎఐఎస్ ఎఫ్) జిల్లా కార్యదర్శి ఎర్రస్వామి, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నాగ సూరెంద్ర యారవ్ లు మాట్లడుతు స్థానిక పాణ్యం మండలంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు విద్యార్థులకు కనీస మౌలిక వసతులు,సౌకర్యాలు, తరగతి గదులు, ల్యాబ్లు ,విద్యార్థులకు టాయిలెట్లు త్రాగు నీరు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.డిగ్రీ కళాశాల కు స్కూల్ కు సంబందించిన నాలుగు తరగతి గదులు ఇచ్చారు అందులో క్లాస్ లు నిర్వహిస్తున్నారు అవి కూడా పైన పెచ్చులు ఊడి విద్యార్థుల మీద ఎప్పుడు పడతాయో అని భయం తో బిక్కుబిక్కు మంటు పాఠాలు వింటున్నారు అని అన్నారు.ఈ విషయంపై గత రెండు సంవత్సరాల నుండి మండల తహశీల్దార్,జిల్లా అధికారులకు తెలియజేసిన ఇంతవరకు ఏ అధికారి కూడా కళాశాలకు వసతులు కల్పించడం లేదు. విద్యార్థి సంఘల నాయకులు వాపోయారు.ఈరోజు విద్యార్థి సంఘాల అద్వర్యం లో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. పాణ్యం డీగ్రీ కళాశాల కు తక్షణమే సోంతభవనం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమంన్ని ఉద్రిక్రిత చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాలక్రిష్ణ నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల ఘాట్‌లో ప్రమాదం.. ఇద్దరికి గాయాలు..

**మహానంది, పల్లె వెలుగు :**



నంద్యాల– గిద్దలూరు జాతీయ రహదారిలోని నల్లమల ఘాట్ రోడ్డులో దిమ్మెల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం గిద్దలూరు నుంచి నంద్యాలకు వస్తున్న వరి కోత మిషన్, గిద్దలూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న రామాంజనేయులు, నాగేంద్ర అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయని ప్రయాణికులు తెలిపారు.గాయపడిన వారిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నంద్యాల వస్తుండగా మలుపు వద్ద ప్రమాదవశాత్తు బ్రేకులు ఫేల్ అవ్వడంతో ఈ ఘటన జరిగిందని వరి కోత మిషన్ తో వచ్చిన సిబ్బంది తెలిపారు. గాయాలైన వారు చెన్నూరుకు చెందిన వారుగా.. ప్రస్తుతం అయ్యలూరులో ఉంటు జీవనం సాగిస్తున్నారని సమాచారం. ఈ ఘటనపై విచారణ చేపడుతున్నామని మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి





**విశాఖపట్నంలో 18వ సిఐటియు జాతీయ మహాసభలు సిఐటియు**

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 15**

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు 18వ జాతీయ మహాసభల సందర్భంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక సిఐటియు కార్యాలయం దగ్గర జిల్లా నాయకులు వీరన్న జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి తిప్పన్న వీరు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చే లేబర్ కోడ్లను తీసుకువచ్చి పని గంటలు పెంచుతుందని ఆందోళన వ్యక్తం రాష్ట్ర ప్రభుత్వం కూడా 8 గంటల పని విధానాన్ని పొడిగిస్తూ 13 గంటల వరకు పని చేయించాలని మంత్రివర్గం నిర్ణయం వ్యతిరేకించాలని అన్నారు. వర్కర్ల అందరిని కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని. ఆటో భవనం అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం రాబోయే కాలంలో మరింత పోరాటాలు చేయాలని ఉద్దేశంతో ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన కార్మికుల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎల్లప్ప ,గోపాల్. అంజని, వీరేష్ రాజు భాష తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అంగన్వాడి టీచర్ లకు సెల్ ఫోన్ ల పంపిణి కార్యక్రమం లో జిల్లా కలెక్టరు డాక్టర్ ఏ.సిరి.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అందించిన శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు.

జిల్లా లో ఉన్న అంగన్వాడీ టీచర్ లు 1886 మందికి, సూపర్వైజర్ లు 73 మందికి, బ్లాక్ లెవెల్ లో 9 మంది కోఆర్డినేటర్ లకు కలెక్టర్ శాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న



పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడే విధంగా పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కిచెన్ గార్డెన్ తయారు చేసి, ఆకు కూరలు పండించి, పిల్లలకు ఇచ్చే భోజనం తయారుచేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం గల పిల్లలను ఏవిధంగా గుర్తిస్తారు? వారి ఆరోగ్యం కొరకు ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు..పిల్లలకు పోషకాహారం లేకుండా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలన్నారు.. పిల్లలు పరిశుభ్రం గా ఉండాలని, వారి ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎత్తులు , బరువులను పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి విజయ మాట్లాడుతూ... జిల్లాలో 1978 మందికి శాంసంగ్ 5జి ఫోన్ లను ప్రభుత్వం అందించిందని, ఫోన్ లలో ఉన్న యాప్ లపై, ప్రతిరోజు వారు చేయవలసిన కార్యకలాపాలపై కూడా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి. విజయ, సి.డి.పి.ఓ. అనురాధ , రాజేశ్వరి , సూపర్వైజర్ అనూష , కో ఆర్డినేటర్ బాలు , అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు

**నంద్యాల . డిసెంబర్ 15. (పల్లె వెలుగు ):**

నంద్యాల జిల్లా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్ర ప్రాంత ప్రచార ప్రముఖ్ శ్రీ భయ్యా వాసూ, స్థానిక ప్రముఖ పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా సంపూర్ణ గణవేశ దారులతో మొదటి కార్యక్రమం, తదుపరి ప్రతి హిందూ కుటుంబాన్ని కలిసే లక్ష్యంతో విస్తృత గృహ సంపర్క, ప్రస్తుతం బస్తీల వారీగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తదుపరి కులపెద్దలతో సమావేశాలు, తరువాత ప్రతిష్టిత వ్యక్తులతో సమావేశాలు, తదుపరి యువకులతో, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. వచ్చే విజయదశమికి ప్రతి గ్రామంలో మూడు రకాల శాఖలు బాలల కోసం, యువకుల కోసం, పెద్దల కోసం (ప్రౌఢ) శాఖలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం పంచ పరివర్తన్ ఆధారంగా కులమత బేధాలు, అంటరాని తనం లేని సామరస్యంతో కూడిన, చక్కటి కుటుంబ విలువలు పాటిస్తూ, పర్యావరణ చైతన్యం కలిగిన, స్వధర్మం, స్వదేశీ స్వావలంబన కలిగిన, పౌర విధులు చక్కగా పాటించే వికసిత, సుసంఘటిత,



సామరస్య భారత్ లక్ష్యంగా పని చేస్తున్నట్లు, సమాజ చైతన్యంలో కీలక పాత్ర పోషించే విలేఖరులు దానికి పూర్తి తోడ్పాటు అందించాలని తెలిపారు.సనాతన ధర్మంలో అతి పవిత్రంగా భావించే కొన్ని పదాలను చెడు తలంపుతో పత్రికా భాషలో చోప్పించారని ఉదాహరణకు పంగ నామాలు, అక్షింతలు, శరగోపం లాంటివి. ఆ దురుపయోగాన్ని నివారించాలని పిలుపు నిచ్చారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన కాంస విగ్రహం కొరకు భూమి పూజ చేసిన బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్





**పోరుమామిళ్ల డిసెంబర్ 15 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల మండలం అంబేద్కర్ సర్కిల్ నందుగల పాత విగ్రహం స్థానంలో నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13 అడుగుల విగ్రహం కొరకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టడం జరిగినది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ వారి ఆధ్వర్యంలో ఈరోజు నూతన విగ్రహం కొరకు భూమి పూజ చేయడం జరిగినది. అంబేద్కర్ విగ్రహం త్వరగా పూర్తిచేసి ఏప్రిల్ 14 జయంతి నాటికి ఓపెనింగ్ చేస్తామని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు కన్వీనర్ ముత్యాల ప్రసాద్ రావు మరియు వారి బృందం తెలియజేయడం జరిగినది. అందరి తోడ్పాటు సహాయ సహకారాలు అందించి కలిసికట్టుగా విగ్రహం పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో భాగంగా. ముఖ్య అతిధి బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ గారు. రంగసముద్రం గ్రామపంచాయతీ సెక్రటరీ శివప్రసాద్ రెడ్డి. కమిటీ సభ్యులు బండి ఓబులేష్. షేక్ మహబూబ్ పీరా. ఆది బోయిన మాలకొండయ్య. నాగ దాసరి రాజశేఖర్. ముత్యాల చెనరాయుడు. కోడూరు లక్ష్మీనారాయణ. హీరో హోండా షోరూం సురేష్. ఇరిగేషన్ ఏయ్ రవిచంద్ర. కమిటీ ఉపాధ్యక్షులు అక్కినేని మల్లికార్జున. తిరువీధి జయరాములు. కేశవ. జే పండు. కే అజయ్. సి శ్రీనివాసులు. బండి శ్రీనివాసులు. మరియు దళిత సంఘం నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు కార్మిక సంఘం నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగినది

## మూడో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్**

**భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:**

కాటారం సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని,శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, ముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సోమవారం 5:00 గంటల నుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు,సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా



నిషేధించబడిందన్నారు.పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.

## మహిళలపై దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




**బద్వేల్ డిసెంబర్ 15( పల్లె వెలుగు):**

మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను, అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య బద్వేలు నియోజకవర్గ ఇన్చార్జి నాగ దాసరి ఇమ్మానుయేలు పేర్కొన్నారు సోమవారం మహిళా సమైక్య బద్వేలు ఏరియా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది,ఈ సందర్భంగా ఆ సంఘం ఇన్చార్జి ఇమ్మానుయేలు మాట్లాడుతూ,దేశంలోనూ ఇటు రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటిని అడ్డుకట్ట వేయాలని, ఫోక్స్ చట్టం, నిర్భయ చట్టం, దిశా చట్టం, రకరకాల చట్టాలు తెచ్చినప్పటికీ, నిలువరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ పేరుతో పోటీపడుతూ, ధరలు పెంచి పోషిస్తుంటే, ఆ భారం అంతా మహిళలపై పడుతున్నది ప్రభుత్వం మద్యాన్ని పెంచి పోషిస్తుంటే, విద్యార్థులు మొదలుకొని వృద్ధుల వరకు బానిస అవుతున్నారు. చిన్నపిల్లలు అని తేడా లేకుండా మద్యం మత్తులో లైంగిక దాడులు చేసి చంపడం చేస్తున్నారు. చట్టాలు నాయకుల చుట్టాలవుతున్నాయి. వీటన్నిటినీ ఎదుర్కోవడంలో, మహిళలు ఆత్మ సైర్యంతో ముందుకు పోవాలని, మహిళల హక్కుల కోసం వారి భద్రత కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏరియా నాయకులు విజయమ్మ, పట్టణ నాయకులు, సలోమి, నాయకులు విజయ కుమారి ఓబులమ్మ కృప సుప్రజా లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆంధ్రరాష్ట్ర సాధనలో ఆయన యొక్క పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా, పట్టిపాడు గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుండే ఆయన వినయం, ధర్మబద్ధతతో జీవించేవారు. ఇంజినీరింగ్ విద్యనభ్యసించిన అనంతరం, మద్రాసులో రైల్వే శాఖలో పనిచేశారు. కానీ దేశసేవ పట్ల ఆసక్తితో ఉద్యోగాన్ని వదిలి మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరించారు.స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలందరికీ స్ఫూర్తిదాయకుడు. ఆయన జ్ఞాపకార్థం నెల్లూరు జిల్లా పేరును "పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా" అని మార్చారు.అలాంటి గొప్ప త్యాగధనుడిని స్మరించుకుంటూ, మనం తెలుగు భాషను, సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు , రిజర్వు ఇన్స్పెక్టర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి జిల్లా ఎస్పీ

**భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:**



మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద చేపడుతున్న వాహన తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల పర్యవేక్షణ, ఎన్నికల నియమావళి అమలు తీరును పరిశీలించారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు నిరంతర తనిఖీలు కొనసాగించాలని సూచించారు.జిల్లాలో శాంతిభద్రతలు భంగం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పథకాలు ఇయ్యలే...పనులు చేయలే...

- రావుల కల్పనను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తది
- మాయమాటలు నమ్మితే మళ్లా గోసపడక తప్పదు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:**





అధికారంలోకి వస్తే అనేక పథకాలు ఇస్తమని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లయినా పథకాలుఇయ్యలేదని, తట్టెడు మట్టిపోసే పనులు చేయలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా తాడిచర్లలో బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కల్పన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓట్లకు వచ్చిన కాంగ్రెస్సోళ్లు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇంటింటికి కార్డులు ఇచ్చారని, కానీ 740రోజులైనా ఒక్క గ్యారెంటీని అమలు చేయలేదన్నారు. తాడిచర్ల నాగులమ్మగుడి వరకు రోడ్డు బాగు చేయలేదని, బ్రిడ్జి పనులు పూర్తి చేయలేదన్నారు. ఏఎంఆర్ డేంజర్ జోన్‌లో ఉన్నోళ్లకు పైసలు ఇప్పిస్తామని ఆనాడు చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పటి వరకు పైసలు ఇప్పించారా అని ప్రశ్నించారు. పథకాల పేరుతో మోసం చేస్తారని, ఓట్లు వస్తేనే పథకాలు గుర్తుకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. బతుకమ్మ పండుగకు ఇవ్వాల్సిన చీరలను ఓట్లు వస్తానయని ఇప్పుడు ఇస్తున్నారని, అవి కూడా గ్రూపులో ఉన్న మహిళలకేనని ఆయన వివరించారు. ప్రజల పక్షాన పోరాటం చేసి పథకాలను తీసుకురావాలంటే బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని, తాడిచర్లలో కల్పనను గెలిపించుకుంటే అభివృద్ధి జరుగుతుందని, ప్రజల పక్షాన నిలబడిపోరాటం చేస్తుందన్నారు. గ్రామంలో గ్రామసభ జరిగితే ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ కూడా అక్కడే కుర్చీలో కూర్చుంటరు...మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీల గురించి ప్రజలు అడుగుతాండ్లు ఎప్పుడు ఇస్తరని అడిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి మోసం చేశారని, మళ్లీ కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే మోసపోయి గోసపడక తప్పదన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు తాడిచర్లను వెలుగులోకి తీసుకురావాలని పోరాటం చేశామని, తమ హాయాంలో ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని పదేపదే పోరాటం చేస్తే ఈనాడు కిషన్‌రావు పల్లి వద్ద పనులు మొదలుపెట్టిండ్లని అన్నారు. తాను అందుగులతండా వరకు రోడ్డు పనులు మొదలు పెట్టానని, దాన్ని పూర్తి చేయించాలంటే ఇక్కడ ప్రశ్నించి పోరాడే సత్తా ఉన్నవాళ్లకు అవకాశం ఇవ్వాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేశామని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రభుత్వం మెడలు వంచేలా పనిచేస్తున్నామని అన్నారు. తాను ప్రజల పక్షాన పోరాటం చేస్తే కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఊకదంపుడు కేసులకు భయపడేది లేదని, గెలిచినా ఓడినా ప్రజలకు అందుబాటులోఉంటూ పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తాడిచర్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే, పథకాలు రావాలంటే ప్రశ్నించి పోరాడే కల్పనకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పశ్చిమ ప్రాంత జిల్లా కేంద్రంగా 'ఎమ్మిగనూరు'నే ప్రకటించాలి సి. రంగయ్య





ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేత
సమతా సైనిక్ దళ్ త్వరలో లోకేష్ బాబు ని కలుస్తునట్టు వెల్లడి
భౌగోళికంగా, వనరుల పరంగా ఎమ్మిగనూరుకే అన్ని అర్హతలు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 15

కర్నూలు జిల్లా వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ, నూతన జిల్లా కేంద్రంగా అన్ని రకాల వసతులు, భౌగోళిక అనుకూలత ఉన్న ఎమ్మిగనూరు పట్టణాన్నే ప్రకటించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి. రంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ఆదోని జిల్లా ఏర్పాటు ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూనే, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలకు ఎమ్మిగనూరు మాత్రమే భౌగోళికంగా కేంద్ర బిందువుగా ఉందని గుర్తుచేశారు. ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం, గాజుల దిన్నె ప్రాజెక్టు ద్వారా తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై మాజీ ఎమ్మెల్యే బీవీ మోహన్ రెడ్డి కృషితో ప్రజలకు పుష్కలంగా నీరు అందుతుండటం, విద్యా, వైద్య, వాణిజ్య పరంగా పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుండటం వంటి అర్హతలను ఆయన ప్రస్తావించారు. ఇన్ని అర్హతలు ఉన్న ఎమ్మిగనూరును కాదని, ఆదోనిని జిల్లా కేంద్రం చేసి, కార్యాలయాల కోసం మాత్రం ఎమ్మిగనూరు భూములను తీసుకుంటామంటే ప్రజలు సహించరని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయాన్ని పరిశీలించి, ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

# బావుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

- నగరపాలక అధికారులకు మంత్రి టీజీ భరత్ ఆదేశం
- జొహరపురం శివార్లలోని మూడు బావుల పరిశీలన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





నగరంలోని జొహరపురం శివార్లలో ఉన్న మూడు పురాతన బావులను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం జొహరపురం సమీపంలోని తప్పెటగేరి బావి, చెన్నకేశవ ఆలయం వద్ద ఉన్న బావి, నర్సప్ప బావులను మంత్రి నగరపాలక సంస్థ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణతో పాటు నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఈ బావులను అభివృద్ధి చేయాలని మంత్రి సూచించారు. బావుల ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, చుట్టుపక్కల పరిసరాలు, ప్రజలకు చేరువయ్యే అవకాశం వంటి అంశాలను మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ బావులకు చారిత్రక ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

బావుల అభివృద్ధిలో భాగంగా శుభ్రత, భద్రత, సౌందర్యాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచాలని మంత్రి సూచించారు. బావుల లోపలి మట్టిచెత్త, పిచ్చి మొక్కలు తొలగించడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడం, రక్షణ గోడలు, సురక్షిత ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పచ్చదనం పెంచేలా ల్యాండ్‌స్కేపింగ్, వాకింగ్ ట్రాక్‌లు, కూర్చునే సదుపాయాలు, సమాచార బోర్డులు ఏర్పాటు చేసి కుటుంబాలతో కలిసి సందర్శించేలా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా నగరంలో ఏ.క్యాంపు నుంచి కిమ్స్ ఆసుపత్రి వరకు ఉన్న విభాగిణిని అభివృద్ధి చేసి సుందరీకరించాలని మంత్రి సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేస్తూనే, పరిసర ప్రాంతాలు ఆకర్షణీయంగా కనిపించేలా శాశ్వత అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి అనేది మౌలిక వసతులతో పాటు పర్యాటక అవకాశాలను పెంచే విధంగా ఉండాలన్నారు. సంప్రదాయ బావులను పర్యాటక కేంద్రాలుగా మార్చడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగే ప్రదేశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న సంప్రదాయ జల వనరులను పరిరక్షిస్తూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. జొహరపురం శివార్లలోని మూడు బావులను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రి సూచనల మేరకు భద్రత, సౌందర్యం, ప్రజలకు ఉపయోగకరత అనే మూడు అంశాలను కేంద్రంగా చేసుకుని పనులు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్, డిఈఈ క్రిష్ణలత, ఏఈ జనార్ధన్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి చైర్మన్ గా ఇటికేల వెంకటరామిరెడ్డి




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 15 :**

బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన స్వామి దేవస్థానానికి చైర్మన్గా ఇటికేల వెంకటరామిరెడ్డి ఎంపికయ్యారు. రెండేళ్ల పాటు వీరు పదవిలో కొనసాగుతారని ఆలయ చైర్మన్ అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రం దేవాలయంలో నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి చైర్మన్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. సభ్యులుగా లక్ష్మీదేవి కే సురేష్ రాజేశ్వరి రామిరెడ్డి జయంతి కోడి పుల్లయ్య సురేష్ తో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాఘవయ్య ఆచారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు అట్టహాసంగా జరిగిన ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి చైర్మన్ గా ఇటికేల వెంకటరామిరెడ్డి

**బండి ఆత్మకూరు నంది పత్రిక డిసెంబర్ 15 :**



బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన స్వామి దేవస్థానానికి చైర్మన్ గా ఇటికేల వెంకటరామిరెడ్డి ఎంపికయ్యారు. రెండేళ్ల పాటు వీరు పదవిలో కొనసాగుతారని ఆలయ అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రం దేవాలయంలో నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి చైర్మన్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. సభ్యులుగా లక్ష్మీదేవి కే సురేష్ రాజేశ్వరి రామిరెడ్డి జయంతి కోడి పుల్లయ్య సురేష్ తో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాఘవయ్య ఆచారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు అట్టహాసంగా జరిగిన ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేదర కులస్తులకు ఉపాధి కల్పించి ఆదుకోండి..



**జనసేన నాయకులు మల్లికార్జున..**

**మహానంది,పల్లె వెలుగు**

మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామానికి చెందిన మేదర కులస్తులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున కోరారు. సోమవారం రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంగళగిరి జనసేన పార్టీ, అటవీ శాఖ డైరెక్టర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన వంద మేదర కులస్తుల కుటుంబాలు అటవీ సంపద వెదురుతో తయారు చేసిన చాటలు, విసనకర్రలు, చంద్రికలు అల్లుకొని తమ కులవృత్తిగా ఎన్నో సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. నంద్యాల డివిజన్ అటవీశాఖ అధికారులు కష్టపడి అల్లుకున్న పనిముట్ల మీద జరిమానాలు విధిస్తూ, రవాణా సమయంలో వాహనాలను స్వాధీనం చేస్తున్నారని వాపోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు మేరకు వెదురు పనిముట్లు పట్టుకో రాదని ఉన్న,అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్న కూడా నంద్యాల డివిజన్ అటవీ శాఖ అధికారులు మేదర కులస్తులు అల్లుకున్న వెదురు పనిముట్లు, జరిమానాలు విధించడం పాటు రవాణా చేయకుండా, ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మేదర కులస్తుల సమస్యపై త్వరలో అటవీ శాఖ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి, చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మా రెడ్డి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పండుగల నిర్వహణలో వివక్షకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్‌కు సంయుక్త ప్రాతినిధ్యం.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పాఠశాలల్లో పండుగల నిర్వహణ విషయంలో కేవలం క్రిస్మస్ పండుగపై మాత్రమే విధిస్తున్న వివక్షాత్మక ఆదేశాలను ఉపసంహరించుకోవాలి లేదా సవరించాలి అనే డిమాండ్‌తో ఈరోజు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ అడ్రెస్సెస్ సిస్టంలో గౌరవనీయ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కి సంయుక్తంగా ప్రాతినిధ్యం వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో

నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ,ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ %-% ఆంధ్రప్రదేశ్ గౌరవాధ్యక్షులు ఎస్. ఎండి. అబులైస్,మరియు తెలుగు ఉభయ రాష్ట్రాల క్రిస్టియన్ జేఏసీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పాస్టర్ జానయ్య మన్నెం

కలిసి జిల్లా కలెక్టర్ కి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సరస్వతి పూజలు, వినాయక చవితి,



రామనవమి, దీపావళి వంటి అనేక హిందూ పండుగలు పాఠశాల స్థాయిలో నిర్వహించబడుతున్నప్పటికీ, వాటిపై ఎలాంటి ప్రత్యేక ఆంక్షలు విధించడం లేదని తెలిపారు.

అయితే కేవలం క్రిస్మస్ పండుగ విషయంలో మాత్రమే ప్రత్యేక పరిమితులు విధించడం రాజ్యాంగంలోని సమానత్వం, మత స్వేచ్ఛ స్ఫూర్తికి విరుద్ధం అని వారు స్పష్టం చేశారు.

పాఠశాలలు మతాల మధ్య సామరస్యం, సౌహార్దాన్ని పెంపొందించే కేంద్రాలుగా ఉండాలని, కానీ ఇలాంటి వివక్షాత్మక ఆదేశాలు విద్యార్థుల్లో అసమానత్వ భావనను పెంచుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ఈ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలి లేకపోతే అన్ని మతాల పండుగలకు సమానంగా వర్తించే విధంగా సవరించాలి అని వారు డిమాండ్ చేశారు.



దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఈ విషయాన్ని జిల్లా విద్యా అధికారి (డీఈవో) తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నాయకులు %తాము ఎలాంటి మత వ్యతిరేక వైఖరితో కాకుండా, రాజ్యాంగబద్ధమైన సమానత్వం, మత సామరస్యం పరిరక్షణ కోసమే ఈ ఉద్యమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలోఎస్డీపీఐ పార్టీ నుంచి కలాం, జకీవుల్లా,ఎంఐఎం పార్టీ నుంచి అయ్యుబ్, సమీర్,మరియు క్రిస్టియన్ సంఘాల పీటర్ ప్రభు, నైవేద్యం కిషోర్, యేసురాజు, రవి , స్పర్జన్, రాజు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల వాసి, ఖలీల్ సిద్దీఖి హైస్కూల్, నేషనల్ కళాశాల పూర్వ విద్యార్థి ఫురా?న్ నదీమ్ కు ఎన్ఐటి సిల్చర్ డాక్టరేట్.

**ఉన్నత లక్ష్య సాధనలో సఫలీకృతుడైన డా. ఫురా?న్ యువతకు ఆదర్శం సమద్.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణానికి చెందిన ఖలీల్ సిద్దీఖి పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు యం. ఫైరోజ్ షా సిద్దీఖి మరియు ఉపాధ్యాయురాలు రెహానా బేగం దంపతుల తనయుడు ఫురా?న్ నదీమ్ ప్రతిష్టాత్మక నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి), సిల్చర్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (పవర్ సిస్టమ్స్) విభాగంలో డాక్టరేట్ (పిహెచ్. డి) పట్టాను డిశంబర్1,2025న విజయవంతంగా సాధించారు. పాఠశాల విద్యలో ఉర్దూ మీడియంలో చదివి, నేషనల్ కళాశాలలో ఇంటర్ చదివిన నంద్యాల విద్యార్థి ప్రొఫెసర్ గ్రూప్ గోస్వామి మార్గదర్శకత్వంలో "స్ట్రాటజిక్ మేనేజ్మెంట్ ఆఫ్ వర్చువల్ పవర్ ప్లాంట్స్ ఫార్ డీరెగ్యూలేటర్ ఎనర్జి మార్కెట్స్ ఇన్ స్మార్ట్ గ్రిడ్ ఎన్విరాన్మెంట్స్" కాగా ఇది ఆధునిక స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థలు, విద్యుత్ మార్కెట్ల స్వేచ్ఛా కరుణ పరిస్థితులలో పవర్ ప్లాంట్ల సమర్థ నిర్వహణపై దృష్టి సారించింది. ఈ పరిశోధన ద్వారా విద్యుత్ వ్యవస్థలో ప్రణాళిక, నిర్వహణతో పాటు ఖర్చు తగ్గింపులో కీలకమైన సూచనలు లభించాయని నిపుణులు వెల్లడించారు.



డా. ఫుల్ ఖాన్ సమర్పించిన థీసిస్ ను ఎన్ఐటి సిల్చర్ డాక్టరల్ కమిటీతో పాటు ప్రొఫెసర్ శు భోజిత్ ఘోష్ విస్తృతంగా మూల్యాంకనం అనంతరం అధ్యాపకులు సమక్షంలో థీసీస్ కు ఆమోదించారు. ఫురా?న్ ప్రచురించిన ఏడు పరిశోధనలకు అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఎస్ సి ఐ సూచిక గల జర్నల్స్ లో, కాన్ఫెరెన్సుల్లో ప్రచురితమై వేయ్యికి మించి సైటేషన్స్ లభించడం గమనార్హం. ఆ సందర్భంగా స్థానిక జమాఆతె ఇస్లామీ హింద్ కార్యాలయంలో అధ్యక్షులు అబ్దుల్ సమద్ ఆధ్వర్యంలో డా. ఫుల్ ఖాన్ నదీమ్ కు శాలువా



కప్పి మెమోంటోతో ఘనంగా సత్కరించారు. అబ్దుల్ సమద్ మాట్లాడుతూ డా. ఫుల్ ఖాన్ ను సన్మానించడం ఆనందంగానూ, గర్వంగా ను ఉందని నదీమ్ సాధించిన డాక్టరేట్ ఘనత నంద్యాల ప్రాంతానికి గౌరవంగా ఉందన్నారు. డా.ఫురా?న్ కు దక్కిన గౌరవం యువతకు ఆదర్శం అన్నారు. డా. ఫురా?న్ నదీమ్ మాట్లాడుతూ విద్యా మెట్లు కష్టమైనా ప్రతిఫలం మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఫురా?న్ తండ్రిగారు ఫైరోజ్ సిద్దీఖి, జమాఅత్ సభ్యులు అబ్దుల్ ఖాదర్ జీలాని, సి. యం. జక్రియా, ముహమ్మద్ ఫయాజ్, ముహమ్మద్ యూనూస్, అబ్దుల్ అలీం, అన్సార్ బాషా,మహబూబ్ తదితర మిత్రులు హాజరై సన్మానించారు.

# వడ్డెర కులస్తుల ఆత్మీయ బంధువు గౌరవనీయులు మంత్రివర్యులు శ్రీ ఎన్ ఎం డి ఫరూక్ .

**ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వడ్డెరుల డిమాండ్లను తీసుకెళ్తా.**

**వడ్డెరులంటే సీఎం చంద్రబాబు నాయుడు కి మరియు ఎన్ ఎం డి ఫరూక్ కి ఎంతో అభిమానం.**

**వడ్డెరులను ఎస్ టీ జాబితాలో చేర్చే బాధ్యత గౌరవనీయులైన మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తీసుకోవాలి.**

**పల్లె వెలుగు నంద్యాల.**

వడ్డెర కులస్థులు అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంతో అభిమానమని, వడ్డెర కులస్థుల న్యాయమైన డిమాండ్లను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీ మంత్రి వర్యులు ఎన్ ఎం డి ఫరూక్ హామీ ఇచ్చారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని పాత సూరజ్ గ్రాండ్ హోటల్‌లో నంద్యాల జిల్లా వడ్డెర సంఘ సమావేశానికి మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వడ్డెరలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, సమాజ అభివృద్ధిలో వడ్డెరల పాత్ర ఎంతో కీలకమన్నారు. యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ప్రజలకు ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలని సూచించారు. వడ్డెర కులస్థుల న్యాయమైన డిమాండ్, వడ్డెర కులాన్ని ఎస్. టీ జాబితాలో చేర్చే బాధ్యత తీసుకోవాలని, అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వం కు పంపేలా చూడాలని సలహా ఇచ్చారు. మైనింగ్ రంగంలో వద్దేరులకు రాయల్టీ సభ్యత్వం, లీజ్ అనుమతిపై ప్రత్యేక హక్కులు కల్పించేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్యా పరంగా వడ్డెరలు బలోపేతం




కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే చక్రధర్ మాట్లాడుతూ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆయన పేరుతో కమిటీ హాల్ నిర్మించాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వడ్డెర కులస్థులకు రాజకీయ నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని, శ్రీశైలంలోని అఖిల భారత శ్రీశైల వడ్డే, వడ్డెర, ఒడియ రాజుల నిత్య అన్నదాన సత్రంలో జరుగుతున్న అక్రమాలకు ముగింపు పలికి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్ రంగంలో వడ్డెరలకు రాయల్టీ సభ్యత్వం, లీజ్ పర్మిషన్లపై ప్రత్యేక హక్కులపై అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. వడ్డెర కుల ధ్రువీకరణ పత్రాల్లో వడ్డెర, ఒడియ వడ్డెర, వడ్డె రాజులు అనే పేర్లు స్పష్టంగా నమోదు అయ్యేలా తీర్మానం చేయాలని, ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా రంగాల్లో వడ్డెరలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో వడ్డెర సంఘ జిల్లా అధ్యక్షులు వడ్డె చక్రదర్, వడ్డెర నాయకులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ని గజ మాలతో ఘనంగా సన్మానం చేశారు.



## నంద్యాలలో శ్రీ వెంకటేశ్వర కళామండలి ఆధ్వర్యంలో నిర్వహించు ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి గౌరవనీయులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ ని నంద్యాల పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళామండలి (ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన కమిటీ) సభ్యులు పాలగిరి శివరామిరెడ్డి , సూర్య బాబు, మధుసూదన్, జిల్లాల శ్రీరాములు మర్యాదపూర్వకంగా వారి నంద్యాల క్యాంపు కార్యాలయం నందు కలిసి ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కళామండలి సంఘం నంద్యాల వారి ఆధ్వర్యంలో 16-12-2025, మంగళవారం రాత్రి 9:00 గంటలకు నంద్యాల విక్టోరియా రీడింగ్ రూమ్ నందు నిర్వహించనున్న పౌరాణిక నాటక ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి ఫరూక్ ఆవిష్కరించారు.

## చలో కర్నూల్ బుట్టా రేణుకమ్మ సైన్యం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 15:

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా, ప్రజల హక్కుల కోసం పోరాడే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల మహా ఉద్యమ ర్యాలీ రాజకీయ చరిత్రలో నిలిచే ఘట్టంగా మారనుంది.ఈ చారిత్రాత్మక ఉద్యమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి వెయ్యి మందికి పైగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అపూర్వ ఉత్సాహంతో పాల్గొనడానికి సిద్ధమయ్యారు. ప్రజల గళంగా, పోరాటాల నాయకత్వంగా నిలిచిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక నేతృత్వంలో, 100 వాహనాల భారీ కాన్వాయ్‌తో ఆమె సైన్యం "చలో కర్నూలు" నినాదంతో గర్జిస్తూ ముందుకు సాగింది.ప్రతి వాహనం ప్రజా సంకల్పానికి ప్రతీకగా, ప్రతి కార్యకర్త ప్రజల హక్కుల కోసం నిలబడే సైనికుడిగా మారిన ఈ మహా ప్రస్థానం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శక్తి, ఐక్యత, పోరాట సంకల్పానికి అద్దం పడుతోంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం మరోసారి ప్రజా ఉద్యమాల కేంద్రబిందువుగా నిలుస్తూ, అన్యాయాలకు ఎదురు నిలిచే పోరాట పథాన్ని దేశానికి చూపిస్తోంది.



## గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారికి ఆహ్వానం



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఇండియన్ జిప్స్ మినిస్ట్రీస్ వారు డిసెంబర్ 22 సోమవారం, సాయంత్రం 6:00 గంటలకు స్థానిక వైయస్సార్ నగర్ నందు నిర్వహించనున్న "సపోజ్ గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్" కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ని నంద్యాల టిడిపి కార్యాలయం నందు నిర్వాహకులు తాటికొండ బుగ్గ రాముడు ఆహ్వాన పత్రిక ఇచ్చి వారిని ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వారి వెంట బీసీ సాధికార రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు, కళాకారుడు పాలగిరి శివరామిరెడ్డి పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి.

**రీ-ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**పీజీఆర్ఎస్ కు 267 మంది అర్జీదారులు.**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి, సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రీ-ఓపెన్ అయిన 525 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులను ఆదేశించారు. ఇంకా చూసుకోని





76 దరఖాస్తులు ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు స్వీకరించిన 47,805 దరఖాస్తులలో 41,422 దరఖాస్తులను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న దరఖాస్తులతో పాటు వీఐపీ గ్రీవెన్స్‌లను కూడా అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. అకౌంట్స్ స్పేస్‌కు సంబంధించి ఇప్పటివరకు 7 లక్షల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయగా, ఇంకా రెండు లక్షల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాల్సి ఉందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, డ్రోన్ ద్వారా పై చేసిన వ్యవధిని తప్పనిసరిగా డ్రోన్ మార్ట్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**ప్యాపిలి మండలం, ఉటకొండ గ్రామానికి చెందిన గోరంట్ల కిరణ్‌కు సర్వే నెం. 237లో మొత్తం 3.15 ఎకరాల భూమి ఉండగా, ఆన్లైన్‌లో కేవలం 2.46 ఎకరాల భూమి మాత్రమే నమోదు అయిందని, మిగిలిన 0.69 ఎకరాల భూమిని కూడా ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు గ్రామ రైతులు అర్జీ సమర్పించారు.ఉయ్యాలవాడ మండలం, బోడెమ్మనూరు గ్రామానికి చెందిన జల్లిగాల్ల నాగేశ్వరమ్మ తన భర్త మరణించి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.గోస్పాడు మండలం, యాళ్లూరు గ్రామానికి చెందిన ఎన్. సుధాకర్ రెడ్డికి సర్వే నెం. 316/ఎలో 4 సెంట్ల భూమి ఉండగా, రీ సర్వే సమయంలో 3.80 సెంట్లు మాత్రమే నమోదు అయిందని, మిగిలిన 0.20 సెంట్ల భూమిని పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 267 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 107 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందిస్తాం.**
**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 15-12-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎల్ ఫిర్యాదిదారుల నుంచి 107 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,



ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని....** 1. నా తల్లిదండ్రుల పేరు మీద ఉన్న భూమిని నా అనుమతి లేకుండా మా అన్నదమ్ములు చట్ట విరుద్ధంగా విభజించి నాకు అన్యాయం చేశారని వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని పిన్నాపురం గ్రామానికి చెందిన వెంకటరాజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2.నాకు బజాజ్ ఫైనాన్స్ లో ఎలాంటి లోను లేదు. కానీ బజాజ్ ఫైనాన్స్ వారు మా గ్రామ ప్రజలకు ఫోన్ చేసి మీ పేరుతో రామారావు లోన్ తీసుకున్నాడని చెప్పడంతో వారికి మాకు తగాదాలు జరుగుచున్నవి.ఇందులో ఎలాంటి వాస్తవం లేదని చెప్పిన వారు వినడం లేదని మా సమస్యను పరిష్కరించండని పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన రామారావు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

3.అబ్దుల్లాపురం గ్రామం లో మండల రెవెన్యూ అధికారి వారు మంజూరు చేసిన పత్రం రిత్య 47 సెంట్లు భూమి మాకు ఉంది. సదరు భూమిని నా భర్త మరణానంతరం నా పక్క పొలంలో ఉండే వెంకటరామిరెడ్డి ఆక్రమించుకొని పొలంలోకి వెళ్ళనివ్వకుండా పంట వేసుకొని ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని రత్నమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

## ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి.

ఫైవ్ స్టార్ రేటింగ్ పరికరాల వినియోగంతో విద్యుత్ ఆదా సాధ్యం.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఇంధనాన్ని పొదుపు చేస్తూ భావితరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించాలనే ఉద్దేశంతో 2001వ సంవత్సరంలో ఇంధన పొదుపు చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి సహజ వనరులు మన నిత్య జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని అవసరమైన మేరకు మాత్రమే వినియోగిస్తూ ప్రత్యామ్నాయ వనరులపై కూడా దృష్టి సారించాలని సూచించారు. గృహోపకరణాల విషయంలో ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న పరికరాలు వినియోగిస్తే విద్యుత్ బిల్లులో గణనీయమైన ఆదా సాధ్యమవుతుందని





తెలిపారు. సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడి లైట్లు ఉపయోగించడం ద్వారా సుమారు 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేయవచ్చన్నారు. అవసరం లేని సమయంలో ఫ్యాన్లు, లైట్లు, టీవీలు ఆన్‌లో ఉంచకూడదని, ముఖ్యంగా ఎసీలను 24 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉపయోగిస్తే సుమారు 6 శాతం విద్యుత్ ఆదా అవుతుందని వివరించారు. ఇళ్లకు లేత రంగులు వేయడం వల్ల తక్కువ విద్యుత్ వినియోగంతోనే ఇల్లు ప్రకాశవంతంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రిఫ్రిజిరేటర్లలోని రబ్బర్ సీల్ పాడైతే వెంటనే మార్చుకోవడం ద్వారా విద్యుత్ వృథా తగ్గుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నీరు, గ్యాస్, ఇతర సహజ వనరులను వృథా చేయవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్బన్ డయాక్సైడ్, గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల వల్ల కాలుష్యం అధికమై ప్రపంచంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రిఫ్రిజిరేటర్లను వేడి వనరుల దగ్గర గానీ, గోడకు చాలా దగ్గరగా గానీ ఉంచవద్దని, వేడి పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచకూడదన్నారు. అవసరం లేకుండా ఎసీలను ఆన్‌లో ఉంచడం నివారించాలని సూచించారు.

విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు నియంత్రణ ప్రతిజ్ఞను అధికారులతో కలెక్టర్ చేయించారు.

## ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం మండల స్థాయి అధికారులతో వర్ధంతి నిర్వహణ.



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని మండల అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక ధృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు గారు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. "పొట్టి శ్రీరాములు గారు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని. ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు గారు," అని తెలిపారు. శ్రీరాములు గారి దీక్ష మరియు త్యాగ ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని వారు తెలియజేశారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 15**



ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగు సిఐటియు అఖిలభారత 18వ మహాసభ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అరుణపతాక ఆవిష్కరించాలన్న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు..వెంకటేష్ అధ్యక్షతన సిఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు సీఐటీయూ జెండాను ఆవిష్కరించాడం జరిగింది ఈ సందర్భంగా వెంకటేష్ నాగరాజు మాట్లాడుతూ మన రాష్ట్రం లో పారిశ్రామిక రాజధాని అయిన విశాఖ మహానగరంలో మొట్టమొదటిగా జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని, దేశంలో కార్మికుల సంక్షేమం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలలో రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే సంస్కృతి తేస్తున్నారని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను మొత్తంగా కలిపి నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి కార్మికుల కష్టార్జితం ద్వారా ఏర్పడిన ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్మడం, మూసేయడం జరుగుతుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను మూసేయడం కానీ అమ్మడం కానీ జరుగుతున్నందున కార్మికులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడుతున్నారని తెలిపారు.బ్రిటిష్ కాలం నుండి పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి 8 గంటల పని13 గంటలు చేస్తూ సమాన పనికి సమానవేతనం,పని భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని గుర్తు చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగాటా ఆడుతున్నాయని విమర్శించారు. ఆ సంఘటితంగా కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలుపై సమరశీల పోరాటాలకు సిద్ధమవుదామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హమాలీ హులిగప్ప, నాగరాజు, వీరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న శాయంపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వలుపదాసు చంద్రమౌళి



**భూపాలపల్లి డిసెంబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:**

శాయంపేట గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వలుపదాసు చంద్రమౌళి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రమౌళి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో శాయంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాసాని శాంత - రవి కు తన పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు.

# విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావం తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరం.

**ఒత్తిడిని జయించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావాన్ని తగ్గించి, మానసిక ఒత్తిడిని జయించేలా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలు మరియు ఆత్మహత్యల నివారణకు సంబంధించి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఎంసీ) ఏర్పాటు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, ఆత్మహత్యలను



నివారించేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి స్థాయిని అంచనా వేయడంతో పాటు, అవసరమైన సమయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు అందించాల్సిన మద్దతు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడానికి కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అదే విధంగా క్యాంపస్‌లలో ర్యాగింగ్ వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు మరియు సహపాఠ్య కార్యకలాపాల వైపు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అధిక ఒత్తిడి పెట్టకుండా, వారికి నచ్చిన రంగాల్లో ప్రతిభ కనబర్చేందుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. కళాశాలల్లో విద్యార్థులను పోల్చడం లేదా గ్రేడింగ్ చేయడం కాకుండా, అందరినీ సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పీఎస్సీ %డ% కెవిఎస్సీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. శశికళ, అదనపు ప్రభుత్వ న్యాయవాది ఏ. వెంకటేశ్వర్లు, డీవిఈఓ శంకర్ నాయక్, బాలల సంరక్షణ అధికారి డి. స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలకు ఇంటికో మనిషి ఊరుకో వాహనం కదలిరండి

**పల్లెవెలుగు బేతంచర్ల. డిసెంబర్ 15:-**

ఈనెల 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగబోతున్న సిఐటియు అఖిలభారత మహాసభలకు ఇంటికో కార్మికుడు ఊరుకో వాహనం కదలి రావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సీనియర్ నాయకులు ఎస్ సాదిక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. బేతంచర్ల మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ నందు అఖిలభారత మహాసభ జయప్రదం సిఐటియు జెండావిష్కరణ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి రామాంజనేయులు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ఎస్ సాదిక్ హుస్సేన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఎల్లయ్య, సాదిక్, రామాంజనేయులు మాట్లాడుతు కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించడమే కాకుండా, ఎన్నో దశాబ్దాల కాలంగా కార్మికులు రక్తం ధార పోసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర



మోడీ ప్రభుత్వం కేవలం నాలుగు లేబర్ కోడ్లు గా అమలు చేయడం చాలా దుర్మార్గమని వారన్నారు. కార్మికుల స్వేచ్ఛ కోసం కార్మికుల హక్కుల కోసం విశాఖపట్నంలో జరగబోతున్న సిఐటియు అఖిలభారత మహాసభలో దేశవ్యాప్తంగా 2000 మంది ప్రతినిధులు, అలాగే 15 దేశాల నుండి మహాసభలకు మేధావులు హాజరై మహాసభలలో కార్మికుల భవిష్యత్తు పోరాటాలకు రచిస్తున్న ప్రణాళికలు ఆధారం చేసుకుని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని అలాగే కార్మికులందరూ సంఘటితమై కదలి రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి దేశంలో ఎక్కడా లేబర్ కోడ్ల విధానం అమలు కాకముందే మన రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 13 గంటల పని విధానాన్ని అమలు చేయడం చాలా బాధాకరమని వారన్నారు. ఈ లేబర్ కోడ్ విధానం వల్ల కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అందుకే కార్మికుల హక్కుల పరిరక్షణకై విశాఖపట్నంలో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలకు కార్మికులు నాయకులు అధిక సంఖ్యలో హాజరై, భవిష్యత్తు పోరాటాలకు కార్మిక అధినాయకత్వం ఇచ్చే సలహాలను సూచనలు పాటిస్తూ ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి రాజు, స్వామి నాయుడు, రాజబాబు, నరసింహ వెంకటరమణ, నాగరాజు, టింగు, అయ్యన్న, శ్రీనివాసులు, హరికృష్ణ, ఎర్రన్న నాయక్, వెంకటేష్ నాయక్, అన్లోడింగ్ నరసింహ, హరి, సుబ్బరాయుడు, జాకీర్, గద్ద గఫూర్, రాముడు, వెంకటరమణ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రజలు హర్షించరు





- జిల్లా నుంచి 4.21 లక్షల సంతకాల సేకరణ: ఎస్వీ మోహన్ రెడ్డి
- ఎస్టీ బీసీ హాస్టల్ నుంచి రాజ్ విహార్ వరకు భారీ ర్యాలీ
- సంతకాల ప్రతులను పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలింపు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం కర్నూలు జిల్లాలో విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి సేకరించిన 4,21,217 సంతకాల ప్రతులను సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా కర్నూలులోని ఎస్టీ, బీసీ హాస్టల్ నుంచి రాజ్ విహార్ సెంటర్ వరకు దాదాపు 5,000 మంది పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాన్ని కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

**ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు: ఎస్వీ**

ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రజలు తమ సంతకాల ద్వారా నిరసన తెలియజేశారని గుర్తుచేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సంతకాలన్నింటినీ ఈనెల 18న పార్టీ అధినేత వైఎస్ జగన్ గవర్నర్‌కు అందజేస్తారని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సాయి ప్రసాద్ రెడ్డి, శ్రీదేవి, ఎమ్మెల్సీ మధుసూదన్, మేయర్ బి.వై.రామయ్య, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి బుట్టా రేణుక, ఎమ్మిగనూరు ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి, కోడుమూరు ఇంచార్జి సతీష్, పత్తికొండ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు అంబేద్కర్ చిత్రపటం అందజేత





నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 15:

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా నందవరం మండలం కనకవీడు గ్రామంలో నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధికారప్రతినిధి ఆరెకంటి సత్యన్న మాదిగ మేనల్లుడు తగరం విజయ్ కుమార్ %షవసవం% పూలదాసు భారతి వివాహానికి ముఖ్య అతిథులుగా ఎసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల గ్రూప్ అధినేత,దివ్యాంగుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగనేటి నరసన్న పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఈ రాష్ట్రంలో ఎక్కడున్నా వారికి తోడుగా అండగా ఉంటామని మాట్లాడి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం స్థాపించినప్పటి నుంచి నేటి వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలు 2389 అందించడం జరిగింది.రాబోయే రోజుల్లోన కుల మతాలకు అతీతంగా ప్రతి ఇంట్లో దేవుళ్ళ ఫోటోలుతో సమానంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలను పెట్టుకొని పూజించే విధంగా పోరాటం చేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సపోగు ప్రశాంత్ కుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఎంఎస్ఎఫ్ కనకవీడు సంధ్యపోగు ఎర్రన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ప్రధాన కార్యదర్శి సంధ్యపోగు హనుమంతు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కనకవీడు గ్రామ నాయకులు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ నాయకులు జాన్ మరియు బండారి మనోహర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మృతి.

**మహానంది, పల్లె వెలుగు :**





మహానంది మండలం అబ్బిపురం గ్రామంలోని అరుంధతి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ఇ ఎస్ ఎస్ మరియమ్మ (79) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ పాఠశాలలు లేని 1956 సంవత్సరం నుంచి ఏర్పాటుచేసిన ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలోనీ 4,5 తరగతుల విద్యార్థులకు విద్యా బోధన చేసేవారు. ఈమె 2021బి22 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆనాటి డీఈవో జగన్నాథరెడ్డి చేత అవార్డును అందుకున్నారు. 2004బి05 సంవత్సరంలో పదవీ విరమణ చెందారు. ఈమె భర్త మోటపోతుల సైమన్ పాఠశాల కరెస్పాండెంట్ గా ఉండేవారు. ఈయన 2019 సెప్టెంబర్ 29వ తేదీన మరణించారు. వీరికి శామ్యూల్ లాంబెర్ట్, పాల్ పంచరత్నం ప్రేమ్ కుమార్ ఇద్దరు కుమారులు, కూతురు ఎస్తేరు గీతావాణి ఉన్నారు. ప్రస్తుతం మరియమ్మ నంద్యాలలోని పెద్ద చర్చి ప్రాంతంలో పదవీ విరమణ చెందాక సుమారు 21 సంవత్సరాలనుంచి క్రైస్తవ భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ కాలం గడిపేవారు. ఈమె మృతికి మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మ వేణుగోపాలరెడ్డి తోపాటు పలువురు సంతాపం సానుభూతిని తెలిపారు.

## ప్రజా పిర్యాదుల కార్యక్రమంలో ఆర్డీఓ..!



కొత్తగా మరో 21 అర్జీలు

.పోరుమామిళ్ల, డిసెంబర్ 15( పల్లె వెలుగు)

ప్రజల భూ సమస్యల పరిష్కారార్థం సోమవారం స్థానిక శ్రీ శక్తి భవన్ వెలుగు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా పిర్యాదుల కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ పాల్గొని పెండింగ్ లో వున్న పాత అర్జీలను పరిశీలించడం జరిగింది. గతంలోని వివిధ సమస్యలతోబాటు సోమవారం మరలా కొత్తగా 21 అర్జీలు రావడం జరిగింది. ఈ కొత్త అర్జీలతో బాటు పంచాయితీరాజ్ రోడ్డుకు సంబంధించి అర్జీ కూడా ప్రజా పిర్యాదులలో రావడం జరిగింది. వీటి అన్నింటిని తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ సుధాకర్ రెడ్డితో కలిసి ఆర్డీఓ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులతోబాటు ఎంపిడిఓ ఉపేంద్రారెడ్డి వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, భాధితులు పాల్గొన్నారు.

# మాయదారి.. మత్స్యకారులు..!





**-ఏజెన్సీ మాటున**
**నిలువు దోపిడి**
**-'ఏటి గట్టు"న వందలాది స్థావరాలు ఏర్పాటు**
**-అలివి వలతో చేపల వేట**
**-చేపల మాటున ఎర్రచందనం అక్రమ రవాణా..?**
**-'భూకబ్జా"కూ బరితెగింపు**
**-చోద్యం చూస్తున్న అధికారులు**

ఒంటిమిట్ట డిసెంబర్ 16
పల్లెవెలుగు ప్రతినిధి:

"పచ్చ" నోటు పవర్ ఏపాటిదో.. అది బ్రతుకు బండిని ఏ విధంగా నడిపిస్తుందో.. తాము చేస్తున్న అసాంఘిక పనులకు ఎవరు అడ్డొచ్చినా, వారు ఎంతటి వారైనా ఎలా లొంగదీసుకోవాలో.. పట్టువిడుపులలో మెలుకవలు తెలుసుకొని.. అన్ని విభాగలలో రాటుదేలి.. తాతల కాలం నుండి బడుగు జీవితాలను అనుభవించిన తమ కుటుంబాలను ఉన్నత స్థితిలో నిలపాలన్న తపనతో దగాకోరులు ఏజెన్సీలుగా మారి చేస్తున్న దందా అంతాయింత కాదు. "పచ్చనోటు"తో మండలస్థాయి నుండి జిల్లాస్థాయి అధికారులను తమ బుట్టలో వేసుకోవడమే గాకుండా అధికారపార్టీ నాయకులు చూపు తమవైపు తిప్పుకొని.. ధన బలంతో ముంపు పరివాహక ప్రాంతంలో "పెన్నమ్మ" ఏటిగట్టు వెంట అనధికారికంగా వందలాది డేరాలు ఏర్పాటుచేసి, కోస్తా జిల్లాల పరిసర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులకు ఎరవేసి, వారికి మాయమాటలు చెప్పి తీసుకొచ్చి, వారితో నిషిద్ధ ప్రాంతంలో చేపల వేట సాగించి, చేపల మాటున ఎర్రచందనం అక్రమరవాణా చేస్తున్నారన్న అపవాదు మూటగట్టుకుని, అంతటితో ఆగక తామున్న నివాస గృహాలకు పైభాగాన ఉన్న కొండను పిండిచేసి అధికారుల కళ్ళుగప్పి భూకబ్జాకు శ్రీకారం చుట్టడడం చూస్తే.. ఒంటిమిట్ట మండలంలో దగాకోరులు ఏజెన్సీ మాటున ఏ స్థాయిలో దందా సాగిస్తున్నారో అవగతమవుతోంది. గడచిన రెండు పర్యాయాలు ప్రభుత్వం నుండి ముంపు పరిహారం అందుకొని మూడోమారు ముంపు పరిహారం పొందాలన్న ఆశతో, ఉన్న ఊరికి నష్టం వాటిల్లకుండా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఊరు ఊరంతా చేరి ఊసరవెల్లి రాజకీయం చేస్తూ, అధికారపార్టీ నాయకులకు జేజేలు కొట్టి పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ, తాము చేస్తున్న అసాంఘిక కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా దగాకోరులు పన్నుతున్న కుయుక్తులు వర్ణనాతీతం. ఊరు పుట్టింది మొదలు దగాకోరుల వ్యవహారశైలి అంతా తెలిసికూడా సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైయస్సార్ కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలంలో చోటు చేసుకున్న ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సంబంధిత అధికారుల తీరు పట్ల విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి.

**??సోమశిల వెనుక జలాలలో...**

నదీజలాలు సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయని నీటిని నిలువజేసే క్రమంలో సోమశిల జలాశయమును నిర్మించారు. సోమశిల వెనుక జలాలలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి 1986 లో ముంపువాసులకు రాష్ట్ర ప్రభుత్వం ముంపుపరిహారం అందజేసింది. సోమశిల వెనుక జలాలలో ఒంటిమిట్ట మండలంలోని పలు గ్రామాలు మునకకు గురయ్యాయి. అందులో కోనాపురం, కురుగుంటపల్లె, చిన్నపురెడ్డిపల్లి, బోయనపల్లి, పొన్నాపల్లి, మదిలేగడ్డ, గుండ్లమాడ, మాధవరం, ఉప్పరపల్లి, కోటపాడు, బెస్తపల్లి గ్రామాలకు చెందిన పంటపొలాలతో పాటు పూర్తిస్థాయిలో ఆయా గ్రామాలలోని నివాసగృహాలు సోమశిల వెనుకజలాలలో మునిగిపోయాయి. సంబంధిత అధికారులు నియమ నిబంధనల ప్రకారం అంచనా వేసి పంటపొలాలకు, నివాసగృహాలకు ముంపు వాసులకు పరిహారం అందజేశారు. ముంపు పరిహారం తక్కువగా ఇచ్చారన్న ఉద్దేశంతో ముంపు వాసులు కోర్టుకెక్కి కోర్టు ద్వారా తగిన లబ్ధి పొందడం కూడా జరిగింది. రీచ్ ల వారీగా ప్రభుత్వం ముంపు పరిహారం చెల్లించడం కొందరికి ఒక వరంలా మారింది. కొందరు ముందస్తు ప్రణాళిక ప్రకారం తమ గ్రామానికి ఆనుకొని ఉన్న కొత్త కుడమలూరు గ్రామానికి పైభాగాన నూతనంగా ఇల్లు నిర్మించుకొని ఒక కాలనీగా ఏర్పడి.. కొత్త కుడమలూరు, పాత కుడుమలూరు గ్రామాలకు ముంపు పరిహారం ప్రభుత్వం అందజేసిన సమయంలో వీరు కూడా తిరిగి ముంపు పరిహారం పొందడం విశేషం. సోమశిల జలాశయంలోకి వర్షపు నీరు అధికంగా చేరడంతో ముందస్తు చర్యగా ముంపు పరిహారం పొందిన గ్రామస్థులను నాటి జిల్లా కలెక్టర్ ఖాళీ చేయించారు. అన్ని ఊర్లు ఖాళీ చేసి వెళ్లినా, ఇళ్ల చుట్టూ సోమశిల బ్యాక్ వాటర్ చుట్టుముట్టినా రెండో పర్యాయం పరిహారం పొందిన కాలనీ వాసులు మాత్రం తమ నివాసాలను వదలక అలాగే వుండిపోయారు. పైగా అమ్మవారి గుడిని నూతనంగా ఏర్పాటు చేసి ఆప్తులను, బంధుమిత్రులను, రాజకీయ నాయకులను పిలిపించుకొని ప్రతి ఏటా వైభవంగా అమ్మవారి జాతర నిర్వహించి తమ వైపు అందరి దృష్టి పడేలా చేసుకొని తమ వృత్తికి ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్త వహించడం విశేషం. పీ ఎం ఎం ఎస్ వై పథకం ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో 11 లక్షలు పైగా చేపపిల్లలను సోమశిల వెనుక జలాలలో వదిలి మత్స్య సంపద పెంచేందుకు ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టింది. ఏజెన్సీ వారు ఇదే అదునుగా చేసుకొని మత్స్యశాఖ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి "అలివి" వలను ఉపయోగించి అన్ సీజన్లో నిషిద్ధ ప్రాంతంలో చేపలు పట్టి వాటిని ఎండబెట్టి గ్రేడింగ్ ఏర్పరిచి సుదూర ప్రాంతాలకు తరలించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకోవడం విశేషం. ఏజెన్సీ వారు గుట్టు చప్పుడు గాకుండా చేపల మాటున ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్నారన్న అనుమానంతో గతంలో అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహించి వాస్తవాలను బహిర్గతం చేసి వారిపై కేసులు పెట్టి, వీరి ఆగడాలను అరికట్టేందుకు ఒకదశలో చేపలు పట్టుకోకుండా నిలువరించి, ముంపు పరివాహక ప్రాంతంలో ఎవరు సంచరించినా చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరికలు జారిచేయడం జరిగింది. ఈ విషయం మింగుడుపడక మత్స్యకారులు అధికారపార్టీ నాయకుల చుట్టూ తిరిగి, సంబంధిత శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి తమ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తమ పనిని నిర్విగ్నంగా సాగిస్తూ రావడం విశేషం. ఏజెన్సీ వారు తమ దందా నిర్విఘ్నంగా సాగించడం కోసం ఏటి గట్టు వెంబడి వున్న కొత్తూరు, మలినేనిపట్నం, మదిలేగడ్డ, ఉప్పరపల్లి, గుండ్లమాడ, పాత మాధవరం, పొన్నాపల్లి తదితర పరిసర ప్రాంతాలలో ఏటి గట్టు వెంట వందలాది డేరాలను ఏర్పాటుచేసి, కోస్తా జిల్లాలలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, ఏలూరు, నెల్లూరు పరిసర ప్రాంతాల నుండి మాయదారి మత్స్యకారులను పిలిపించి, నిషిద్ధ ప్రాంతంలో యదేచ్ఛగా చేపల వేట సాగించి సొమ్ము చేసుకొంటున్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారులకు ఈ తతంగం తెలిసినా మిన్నకుండిపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. **– బందీలో గిరిజనులు...**

దగాకోరులు ఒక ఏజెన్సీగా మారి ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా సరిహద్దుల్లోని గిరిజనులను తీసుకొచ్చి, పెన్నానది ఒడ్డున ఉన్న అటవీ ప్రాంతంలో గుడారాలు ఏర్పాటు చేసి నిషిద్ధ ప్రాంతంలోని సోమశిల వెనుక జలాలలో చేపల వేట సాగిస్తూ దందా సాగిస్తున్నారు. ఏజెన్సీ వారు తాము తీసుకొచ్చిన గిరిజనులకు సమయానికి సరైన తిండి పెట్టక భయపెట్టి నిత్యం వారితో వెట్టి చాకిరీ చేయించి దందా సాగిస్తున్నట్లు సమాచారం. ఏజెన్సీ వారు పెడుతున్న బాధలను భరించలేక, పస్తులు ఉండలేక గిరిజనులు ఏరు దాటి బయటపడేందుకు నానా అవస్థలు పడుతున్నట్లు వినికిడి. మమ్మల్ని వదలండి మేము వెళ్ళిపోతాం అని గిరిజనులు ఏజెన్సీ వారికి చేతులెత్తి మొక్కినా వదలక పోవడంతో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు రాజారావుకు ఏజెన్సీ వారి దగ్గర బందీగా ఉన్న గిరిజనులు ఫోన్ ద్వారా సమాచారం అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి, వైయస్సార్ కడప జిల్లాలోని బిజెపి గిరిజన జిల్లా అధ్యక్షులతో సంప్రదింపులు జరిపి ఒంటిమిట్ట మండలం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సహకారంతో ఏజెన్సీ వారి చేతిలో బందీలుగా ఉన్న గిరిజనులను విడిపించి వారి స్వగృహాలకు పంపించడం కొసమెరుపు. ఇంత జరిగినా ఏజెన్సీ ముఠా నాయకులు పట్టు వదలని విక్రమార్కుడులాగా సంబంధిత అధికారులను బుట్టలో వేసుకొని మాయదారి మత్స్యకారులను పిలిపించి నిరాటంకంగా మత్స్య సంపదను నిలువు దోపిడీ చేస్తుండడం విశేషం.

**??"భూ"కబ్జాకు బరితెగింపు...**

దగాకోరులు చేపల మాటున సాగిస్తున్న అక్రమ దందాతో ఆగక తాము నివసిస్తున్న ఇళ్లకు పైభాగాన వున్న కొండను యంత్రాలతో చదునుచేసి "భూ"కబ్జాకు బరితెగించడం చూసి ప్రతిపక్షం నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఒంటిమిట్ట మండలంలోని ప్రభుత్వ అధికారులు అధికారపార్టీ నాయకుల తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల మండలంలోని భూబకాసురులు గొల్లపల్లి పంచాయతీ గ్రామపొలం కబ్జా చేసి కంచె వేసేవరకు స్తబ్దుగా ఉండి ప్రతిపక్షం నాయకులు పిర్యాదు చేసిన తరువాత హుటాహుటిన వెళ్లి కంచెను తొలగించి చేతులు దులుపుకోవడం, నామమాత్రంగా హెచ్చరికలు జారీచేసి భూబకాసురులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అలుసుగా తీసుకొని మండలంలోని కొత్త కుడమలూరు పైభాగాన ఉన్న కొండను యంత్రాలతో పిండి చేసి సాగు చేయుటకు యోగ్యంగా మార్చుకొని దగాకోరులు కబ్జా చేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు. చేపలు పట్టేందుకు ఎలాంటి అనుమతులు లేకపోయినా నిషిద్ధ ప్రాంతంలో చేపలు పట్టడం చట్ట విరుద్ధమని, దీనిపై చర్య తీసుకోకుండా దీనికి సహకరించిన మత్స్యశాఖ అధికారులపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ముంపు పరివాహ ప్రాంతాన్ని పరిరక్షించవలసిన బాధ్యత అటవీశాఖ అధికారులపై ఉందని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. రెవెన్యూ, మత్స్య, అటవీశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి నిషిద్ధ ప్రాంతంలో మత్స్యకారులకు నివాసయోగ్యంగా ఏర్పాటుచేసిన వందలాది డేరాలను వెంటనే తొలగించాలని, అంతేగాకుండా అనుమతులు లేకుండా చేపలు పట్టేవారిని ఖాళీ చేయించి మత్స్య సంపదను కాపాడాలని, ముంపు పరివాహక ప్రాంతం నుండి రెండు కిలోమీటర్ల వరకు ఎవరూ పైరు పెట్టవద్దని ఊరు కట్టవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశించినా లెక్కచేయకుండా ముంపు ప్రాంతంలోని కొండను యంత్రాలతో పిండిచేసి పొలం సాగు చేయుటకు అనుకూలంగా చేసుకొని పదుల ఎకరాల ప్రభుత్వభూమిని కబ్జా చేయుటకు పన్నాగం పన్నిన దగాకోరులపై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని పెన్నా పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించాలని ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు.

## భావితరాల భవిష్యత్తు కోసం జిల్లా కావాలి



మన భావి తరాల భవిష్యత్తు కోసం మన ఆదోని జిల్లా గా వెంటనే చేయాలి.
ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు.
నిరాహార దీక్షలో మేము సైతం అంటూ పాల్గొన్న దివ్యాంగులు
దివ్యాంగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి రామాంజనేయులు.
వికలాంగుల సంఘం ఆదోని మండలం అధ్యక్షులు హనుమంత రెడ్డి.

ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 15

ఆదోని జిల్లా సాధన జేఏసీ కి మద్దతుగా వికలాంగుల సంఘం నాయకులు. నిరహర దీక్ష చేయడం జరిగింది ఈ సందర్భంగా వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు హనుమంత రెడ్డి మాట్లాడుతూ.కర్నూలు జిల్లాలో వెనుకబడినటువంటి పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు తో కూడినటువంటి నియోజకవర్గలను అదోని జిల్లా గా ప్రకటించేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తూనే ఉంటామని వారు అన్నారు ముఖ్యంగా జిల్లా గా ఏర్పడితే విద్య వైద్యం అలాగే వ్యవసాయం ఇంకా మెరుగుపడతాయని అలాగే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జిల్లాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్ విడుదల చేస్తుందని వారు తెలిపారు ఆదోని కొత్త జిల్లాతో టెక్నికల్ కోర్స్ అయినటువంటి ఐఐటి విద్య అందుబాటులోకి వచ్చి కొత్త యూనివర్సిటీ కూడ మంజూరు అవుతాయని వారు ఉద్ఘటించారు కావున రాజకీయ నాయకులు పార్టీలకూ అతీతంగా.అదోని.జిల్లా ఏర్పాటుకై నడుం బిగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు నాగరాజు, మల్లికార్జున,నందిశ్వర్,వీరేష్, మల్లయ్య,హనుమంతు,నమోజీ,సీతారామిరెడ్డి, ఈరన్న,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులకు ధన్యవాదాలు

నూతనంగా ఎన్నికైన
భైరవునిపల్లి
గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు



నేలకొండపల్లి డిసెంబర్ 15

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటరు మహాశయులకు భైరవునిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గుండపునేని లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాబివృకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. తన విజయం భైరవునిపల్లి గ్రామ ప్రజల విజయమన్నారు. తర తమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన తనతో పాటు పంచాయతీ పాలకవర్గం మొత్తం గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు లక్ష్మణరావు. ప్రతి ఒక్కరూ తమకు సహకరిస్తే భైరవునిపల్లి గ్రామ పంచాయతీని జిల్లా ని ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో గ్రామ సర్పంచ్ పార్టీ నాయకులు గోళ్ల శ్రీనివాస రావు, మరికంటి రమేష్, గండు సైదులు, పోలంపల్లి పిచ్చయ్య,సిపిఐ నాయకులు కనకబండి శీతరాములు, మల్లేభోయిన ఉపేందర్, బాలిన క్రిష్ణ, తెలుగు దేశం పార్టీ నాయకులు నూక హనుమంతరావు, ఉపసర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు పోలంపల్లి వీరగోపి, పెద్దపాక వెంకన్న, వేనేపల్లి రాజేష్, గోపి ఉపేందర్, పెద్దపాక నాగేశ్వరరావు పోలంపల్లి పుష్ప, బాలిన నందిని, పెద్దపాక మంగమ్మ, ముత్యాల వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇళ్ల స్థలాలు నీటి కుళాయిలు గ్రావెల్ సమస్యలు పరిష్కరించారు



ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి





ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 15

ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు నందవరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 120 అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్వయంగా వినతిపత్రాలు తీసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా వినతులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, స్థలాలు/భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్ , సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రావెల్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కురవ మల్లయ్య, మండల నాయకులు, మండల కన్వీనర్ కాసిం వలి, సొసైటీ చైర్మన్ గోపాల్ సోమల గూడూరు వెంకటరామిరెడ్డి , నాగలదిన్నె ఈరన్న, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, శాంతి, కరుణ సమ్మిళితం క్రిస్మస్ పండుగ

### జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు రాష్ట పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

ప్రేమ, శాంతి, కరుణ సమ్మిళితం క్రిస్మస్ పండుగ అని, క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "క్రిస్మస్" పండుగ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "హై–టి" కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ అనే పండుగ ఒక మతానికి సంబంధించిన పండుగ కాదని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ అన్నారు.. పరస్పరం ప్రేమతో, శాంతి తో నడుచుకోవాలన్న ఏసుక్రీస్తు బోధనలను పాటించాలని మంత్రి సూచించారు. కర్నూలు జిల్లాలో 129 పాస్టర్ లకు 7 నెలల గౌరవ వేతనాన్ని 45,15, 000/– లను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.. జిల్లాలో 182 లక్షల రూపాయల విలువ చేసే చర్చి కి సంబంధించిన ప్రతిపాదనలు జిల్లా నుండి పంపడం జరిగిందన్నారు.. నగరంలో బీసీ, కాపు భవనాలకు



, మైనారిటీకి సంబంధించిన యూనివర్సిటీ కి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, అదే విధంగా నగరంలో క్రైస్తవులకు ఏ పని చేస్తే బాగుంటుందనే దాని మీద క్రైస్తవ సోదరులు చర్చించి తన దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే అందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు..

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఏసుప్రభు జీవితమే మానవాళికి ఒక సందేశం అన్నారు. ఎదుటివారిని ఎలా ప్రేమించాలి, సాటివారి పట్ల ఎలాంటి కరుణ కలిగి ఉండాలి అనే విషయాలను ప్రభువు బోధనల ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతరులతో సమన్వయంగా ఎలా జీవించాలి, సమాజంలో సహాయం అవసరమైన వారికి ఎలా సహాయం చేయాలి వంటి విలువలు ఏసుప్రభు జీవితంలో స్పష్టంగా కనిపిస్తాయన్నారు. ఇవన్నీ ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో ఆచరించాల్సిన విషయాలన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు...

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ ప్రజలు అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు.. యేసుప్రభువు బోధనలు ప్రేమ, కరుణ, సేవ భావనతో నిండి ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఆచరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అనేక







ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు..

అనంతరం క్యాండిల్ లైట్ సర్వీస్ మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు..

కార్యక్రమంలో బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, మైనారిటీ సంక్షేమ అధికారి సబీహా పర్వీన్, క్రైస్తవ మత పెద్దలు, సీనియర్ పాస్టర్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## హాస్టల్ ను సందర్శించిన ఏఎస్ డబ్ల్యూఓ

పోరుమామిళ్లకాశినాయన, డిసెంబర్ 15 (పల్లె వెలుగు)

మండలంలోని నరసాపురం బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని బద్వేల్ ఏఎస్ డబ్ల్యూఓ షేక్ హైపా బేగం సోమవారం సందర్శించడం జరిగింది. విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడంతో బాటు, ప్రభుత్వం కేటాయించిన అన్ని సదుపాయాలు హాస్టల్ విద్యార్థులకు అందడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వార్డెన్ హరికృష్ణకు, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.



# పేరుకే కాదు: ఉపాధికీ ఎసరు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పేరును మోడీ ప్రభుత్వం 'పూజ్య బాపూ గ్రామీణ రోజ్ యోజన (పీబీజీఆర్వై)గా మార్చేసింది. ఇప్పటికే పెట్టిన ఈ ప్రతిపాదన అర్థరహితమని విపక్షాలు, బుద్ధిజీవులు ఒకవైపు ఆందోళన వ్యక్తం చేస్తుండగానే%ా% కనీసం చర్చకు ఆస్కారమివ్వకుండా చేసింది. ఆ రెండు పేర్లతో కాకుండా 'వికసిత్ భారత్–గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ (విబి–జిరామ్‌జి)–2025' అనే బిల్లును పార్లమెంట్ చడీచప్పుడు లేకుండా ఆమోదించుకుంది. ఏ పథకానికైనా పేరేదన్నది ముఖ్యం కాదు. దాని అమలు తీరు ఎలా ఉందనదే ప్రధానం. కొద్దిరోజులుగా కేంద్రం పాలనను పక్కన పెట్టి పేర్ల మార్పునకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు కనబడుతోంది. కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చింది. ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్‌గా మార్చింది. చట్టం అంటే తప్పక అమలు చేయాలి. పథకం అన్నా రంటే అది ప్రభుత్వదయగా మారుతుంది. పని దినాలను 100 నుంచి 125కు పెంచడం మంచిదే కాని, అసలు చట్టాన్నే ఎత్తివేసిన తర్వాత పనిదినాలను పెంచితే మాత్రం ప్రయోజనమేమిటి?




యుపిఏ తొలి ప్రభుత్వ కాలంలో వామపక్షాల సంపూర్ణ మద్దతుతో రూపొందించబడిన ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ చట్టం వంద రోజులు ఉపాధి కల్పించి.. పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏండ్లుగా అమలవుతోంది. ఇప్పుడీ కార్యక్రమానికి హడావిడిగా పేరు మార్చాల్సిన అవసరమేంటో తెలియడం లేదు. గ్రామీణ పేదలకు కనీస జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో రూపొందించిన చట్టం కాస్తా బీజేపీ పాలనలో దాని లక్ష్యం నీరుగారుతోందనే వాదనలున్నాయి. ఈ పథకం పేదల జీవనోపాధి వనరులను బలోపేతం చేయాలనే దాని ప్రధాన లక్ష్యాన్ని సాధించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల చేసిన నివేదిక అందుకు సంబంధించిన కీలక అంశాలను లేవనెత్తింది. వేతనాల రేట్లు స్తబ్దుగా ఉండటం, తగినంత బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం వంటి పలు అంశాలను ఈ నివేదిక ఎత్తిచూపింది. వాటిపై దృష్టి పెట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం దాని ఊసే లేకుండా దీని పేరును మార్చిపడేయడం వల్ల ఉపయోగమేమీ లేకపోగా, దాని అమలుపై మరిన్ని అనుమానాలను రెకెత్తిస్తోంది.

మహాత్మాగాంధీ అన్నా, పూజ్య బాపూ అన్న ఒక్కటే. కాకపోతే గాంధీ అనే పదాన్ని తొలగిస్తే, మోడీ 'ఇగో' సంతృప్తి పడుతుంది అనుకున్నారంతా%ా%తీరా చూస్తే 'గాంధీ లేదు'%ా%'బాపు లేదు'%ా%'రామ్‌జీ' వచ్చాడు. కొత్తపేరుతో బిల్లు ఆమోదం పొందింది. ఈ 'రామ్‌జీ' కచ్చితంగా శ్రీ రాముడైతే కాదు%ా% మహాత్ముడిని హత్య చేసిన నాథూరాం పేరే అయి ఉంటుంది. ఇది జాతిపితకు%ా% ఈ దేశానికి అవమానం. క్రమంగా ఈ దేశ చరిత్ర నుంచి 'గాంధీ'ని చెరిపేసే దుష్టత్వం. అంతేకాదు క్రమంగా 'నాథూరాం గాడ్సే' పేరుతోనే కొత్త పథకాలు వస్తాయనడంలో సందేహమే లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం వంద రోజుల వేతన ఉపాధిని కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, పని పూర్తయిన పదిహేను రోజుల్లోపే డబ్బులు జమ చేయాలన్న వాదనపై సర్కారు నుంచి ఉలుకుపలుకూలేదు.

ప్రస్తుత ద్రవ్యోల్బణానికి అనుగుణంగా, వ్యవసాయ కూలీల కనీస వేతనానికి సమానంగా ఉపాధి హామీ వేతనాలను పెంచాలన్న డిమాండ్ పైనా స్పందన లేదు. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన మెటీరియల్, వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలనే డిమాండ్ లేకపోలేదు. యాప్ ఆధారిత హాజరు, ఆధార్ తప్పనిసరి చేయడం వల్ల మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్ లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని సరళతరం చేయాలని కోరుతున్నా%ా% సర్కారుకు పట్టడం లేదు. కానీ, సామాజిక తనిఖీల పేరుతో, సాంకేతిక సమస్యను అడ్డం పెట్టుకుని స్థానిక నేతలు, అధికారులు అడ్డదారులు తొక్కుతున్నారు. మరోవైపు బడ్జెట్ కోతలు అతిపెద్ద నేరం. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ బడ్జెటు తగ్గిస్తోందని, దీనివల్ల గ్రామీణ పేదలకు నష్టం జరుగుతోందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు ఎంత వాస్తవమో ఈ పదేండ్ల బడ్జెట్ గమనిస్తే ఇట్టే అర్థమవుతుంది.

ప్రభుత్వం ఇలాంటి వాటిపై దృష్టిపెట్టాల్సిన సోయి మరిచి%ా%పేర్లు, ఊర్లు మార్చుకుంటూ కూర్చుంది. చాలా రాష్ట్రాల్లో నోటిఫైడ్ వేతనం రూ.300 వరకు ఉన్నప్పటికీ, పని కొలతల పేరుతో సగటున కూలీలకు రూ.213 వరకు అందుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే వ్యవసాయం గిట్టుబాటుకాక, చాలామంది రైతులు కూలీలుగా మారిన దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయి. పనుల్లేక పట్టణాలకు వలసబాట పట్టిన జనం సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఇవన్నీ ప్రభుత్వ వైఫల్యాలకు అద్దం పడుతున్నాయి. వీటిని గాలికొదిలేసి, పథకం పేరు మార్చడంపై దృష్టి పెట్టడం విచారకరం. పేరు మార్పుకంటే, దానికి నిధులు పెంచడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అంతేతప్ప పథకాల పేర్లు మారిస్తే, పెరుగుతున్న పేదరికం రేటు తగ్గదు.

# చిలీ అధ్యక్ష ఎన్నికల్లో జోస్ ఆంటోనియో కాస్ట్ విజయం

–హైదరాబాద్: ఆదివారం జరిగిన చిలీ అధ్యక్ష ఎన్నికల్లో మితవాద అల్ట్రా–కన్జర్వేటివ్ అభ్యర్థి జోస్ ఆంటోనియో కాస్ట్ విజయం సాధించారు. పెరుగుతున్న నేరాలు, వలసలపై ఓటర్ల భయాలను ఉపయోగించుకోవడంలో అల్ట్రా–కన్జర్వేటివ్ సఫలమైంది. దీంతో 1990 సైనిక నియంతృత్వం తరువాత చిలీలో అత్యంత తీవ్రమైన మితవాద పార్టీ గెలుపొందిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాస్ట్ ప్రత్యర్థి అయిన వామపక్ష సంకీర్ణ అభ్యర్థి కమ్యూనిస్ట్ జీనెట్ జారా ఓటమి పాలైయ్యారు. ప్రాథమిక ఫలితాల ప్రకారం, కాస్ట్ 58% ఓట్లు పొందగా, వామపక్ష ప్రభుత్వంలో మాజీ కార్మిక మంత్రి అయిన జారా 41% ఓట్లను పొందారు. సరిహద్దు గోడలను నిర్మించడం, అధిక నేర ప్రాంతాలకు సైన్యాన్ని మోహరించడం, దేశంలో అక్రమంగా ఉన్న



వలసదారులందరినీ బహిష్కరించాలని కాస్ట్ ప్రతిపాదించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com